గాంధీ జీవిత చరిత్ర ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి



2లో...

కరీంనగర్ వార్త
బుధవారం 10, ఆగష్టు 2022 16 పేజీలు



# ఇంటింటికి జ్వరం.. ఇబ్బందుల్లో జనం

దగ్గు, జలుబు, తలనొప్పులతో అవస్థలు

చికిత్సకోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు

వేలల్లో జేబులకు చిల్లులు

పట్టించుకోని వైద్య, ఆరోగ్యశాఖ



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఏ ఇంటి తలుపు తడితే చాలు జ్వరాలు వణికిస్తున్నాయి. ప్రతి ఇంటిలో జ్వరాలతో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు,జలుబు,చలి జ్వరాలతో జనాలను అతలకుతలం చేస్తున్నాయి. జ్వరాలతో సతమవుతున్న బాధితులు వైద్యం కోసం సిరిసిల్ల,వేములవాడలోని ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా ప్రైవేట్ ఆస్పత్రులు పరీక్షలు పేరిట బాధితులను దోచుకుంటున్నారు. వేలల్లో ఖర్చులు చేసుకోని ఇంటికి వచ్చిన బాధితులు ఇంకా కోలు కొవటంలేదు. దీనికి తోడు రోజులు వానలు కురియడం, వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో ప్రజలు మరింత రోగాల బారిన పడుతున్నారు.

8 లో..




2వపేజీలో...

## ప్రణాళికబద్ధంగా వజ్రోత్సవ వేడుకల నిర్వహణ

- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సోమేష్ కుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లాల్లో ప్రణాళికబద్ధంగా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సిఎస్ సోమేష్ కుమార్ కలెక్టర్లను ఆదేశించారు. వజ్రోత్సవ వేడుకల నిర్వహణపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్‌లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## ప్రతిఒక్కరికి దేశం పట్ల భక్తి కలిగి ఉండాలి

2లో...

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల

**ధర్మపురి, ప్రభాతవార్త :** ప్రతి భారతీయుడికి దేశం పట్ల భక్తిభావం కలిగి ఉండాలని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.



## ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** దేశం గర్వించేలా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వజ్రోత్సవాలలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇంటింటికీ జెండా పంపిణీ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.



2వపేజీలో...

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

**- మంత్రి గంగుల కమలాకర్**

మొదటి పేజీ తరువాయి



గడిచిన 75 సంవత్సరాలలో భారతదేశం ఎంతో పురోగతి సాదించిందన్నారు. భారత కీర్తి పతాక దశదిశలా వ్యాప్తి చెందేలా ఆగస్టు 8 నుంచి 15 రోజుల పాటు వజ్రోత్సవాలను కుల,మతాలకతీతంగా ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలన్నారు. గతంలో సమైక్యాంధ్ర రాష్ట్రంలో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా 8 సంవత్సరాల 4 నెలల 26 రోజులు ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు నారా చంద్రబాబు నాయుడుకు ఉండేదని, ఆ రికార్డును రాబోయే ఆగస్టు 15 నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తిరగరాయనున్నారని తెలిపారు. ఆగస్టు 16న దేశభక్తిని పెంపొందించే విధంగా ఎక్కడివారక్కడ ఏకకాలంలో జాతీయగీతాలాపన చేయాలని, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. రక్తదానం చేయాలని కోరారు. ఈ సంధర్బంగా మంత్రి ప్రజాప్రతినిధులకు, అధికారులకు జాతీయ జెండాను అందజేశారు. కలెక్టర్ ఆర్వి కర్ణన్ మాట్లాడుతూ వజ్రోత్సవాలను ఆగస్టు 8న హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.మంగళవారం నుంచి 22 వరకు నిర్వహించనున్న వజ్రోత్స వేడుకలను ఘనంగా నిర్వహించుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఇంటికీ జాతీయ జెండా ప్రాముఖ్యత గురించి చెప్పి ఇవ్వాలన్నారు. జాతీయ జెండాకు గౌరవమిచ్చి ఎగురవేసే సమయంలో నిబంధనలను పాటించాలన్నారు. అనంతరం మంత్రి, కలెక్టర్, మేయర్, సిపిలతో కలిసి పట్టణంలోని భగత్‌నగర్‌లో ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి జాతీయ జెండాను ఇంటింటికీ అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, నగర మేయర్ సునీల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి , సిపి వి.సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, జివి శ్యాం ప్రసాద్‌లాల్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జిల్లా అధికారులు, కార్పోరేటర్లు, తదితరులున్నారు.

# ప్రణాళిక బద్ధంగా వజ్రోత్సవ వేడుకల నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్రీడం రన్ నిర్వహణలో స్థానిక పోలీసు అధికారులు చురుగ్గా వ్యవహరించాలని, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, కళాకారులు, ప్రభుత్వ సిబ్బంది భాగస్వామ్యం చేస్తూ పకడ్బందీగా ఫ్రీడం రన్ పూర్తి చేయాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 16న ఉదయం 11గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి సామూహికంగా జాతీయ గీతాలపన చేయాలని సిఎస్ పేర్కొన్నారు. వజ్రోత్సవ వేడుకలోల అధికంగా ప్రజలను సమీకరించాల్సిన ఫ్రీడం రన్, ర్యాలీ, సామూహిక జాతీయ గీతాలపన, ఫ్రీడమ్ కఫ్ నిర్వహనలో పోలీసులు అధిక పాత్ర పోషించి విజయవంతం చేయాలని డిజిపి మహేందర్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న







కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 267 గ్రామాలు, 114 మున్సిపల్ వార్డులు, 19 ట్రాఫిక్ జంక్షన్, ఇతర ముఖ్యమైన కూడలిలో సామూహిక జాతీయ గీతాలు పని చేయుటకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రజాభాగస్వామ్యంతో విజయవంతంగా కార్యక్రమాన్ని అమలు చేస్తాని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి రూపేష్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, బిసి వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఉపాధి కల్పనా అధికారి తిరుపతి రావు, ఆర్‌టిఓ రంగా రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, డిసిహెచ్ఎస్ వాసుదేవారెడ్డి, కలెక్టరేట్ ఎఓకెవై ప్రసాద్, ఎలక్షన్ డిటి ప్రవీణ్ తదితరులున్నారు.

# ప్రతిఒక్కరికి దేశం పట్ల భక్తి కలిగి ఉండాలి

**- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల**

మొదటి పేజీ తరువాయి



స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్ర్య సమరయోధులైన ధర్మపురికి చెందని కెవి కేశవులు అలాగే సంగనభట్ల మాణిక్యశాస్త్రిలను గుర్తుచేసుకుంటూ కేవి కేశవులు ఇంటిపైన మంగళవారం ఎంపీ వెంకటేష్ నేతకాని, జడ్పీ చైర్మన్ దావ వసంత, కలెక్టర్ గుగులోతు రవి, ఎస్పీ సింధూశర్మలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి వజ్రోత్సవ వేడుకలను ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం ఎంతోమంది స్వాతంత్ర్య ఉద్యమకారుల ప్రాణత్యాగమని కొనియాడారు. అలాగే ఇంటింటా జాతీయ జెండా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిచే మన ఊరు .. మన బడి వీడియో సిడి ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** జగిత్యాలకు చెందిన ప్రభుత్వ ఉపాద్యాయుడు పాటల రచయిత మన ఊరు మన బడి పాటల వీడియో సిడిని మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రభుత్వ చదువుల పట్ల విద్యార్థులను చైతన్యం చేసే విధంగా పాట ఉందని,ఈ సిడిలను అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందించాలని రచయిత ప్రభాకర్ ను మంత్రి కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావా వసంత సురేష్,పెద్దపెల్లి ఎంపి వెంకటేష్ నేత,కళాశ్రీ గుండేటి రాజు,ఆనంద రావు,అమర్నాథ్ రెడ్డి,కవయిత్రులు మద్దెల సరోజన,ఉజగిరి జమున,అయిత అనిత,అలిశెట్టి రాజు, బొమ్మకంటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# గాంధీ జీవిత చరిత్ర ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

**- కలెక్టర్ ఆర్వి కర్ణన్**





**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను ప్రతి విధ్యార్థి తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అన్నారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రదర్శించిన గాంధీ చిత్రాన్ని కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లో విధ్యార్థులతో కలిసి కలెక్టర్ కొద్దిసేపు తిలకించారు. ఈ సంధర్బంగా ఆయన జాతిపిత మహాత్మాగాంధీ గురించి విధ్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మహాత్మాగాంధీ జీవిత చరిత్రను ప్రతి ఒక్క విధ్యార్థి తెలుసుకోవాలని సూచించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా పాఠశాల విధ్యార్థులను గాంధీ చిత్ర ప్రదర్శన ఈ నెల 9,10, 11 తేదీలతో పాటు 16,17,18,19,20, 21 తేదీలలో జిల్లాలోని 13 థియేటర్లలో గాంధీ చిత్రాన్ని చూపించడం జరుగుతుందని తెలిపారు. సినిమా హాలులో పారిశుద్ధ్యం పాటించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సంధర్బంగా కలెక్టర్ విధ్యార్థులతో కలిసి జాతీయగీతం ఆలపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలి

## పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి ఎర్రబెల్లి

**- మెరిపిరాల గ్రామంలో జాతీయ జెండాల పంపిణి**



**రాయపర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా మండలంలోని మొరిపిరాల, ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో జాతీయ జెండాల పంపిణి నిర్వహించారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు మహిళలు పిల్లలతో కలిసి జెండాలు పట్టుకొని జాతీయ నినాదాలు చేస్తూ ర్యాలీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ 75 ఏండ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా గ్రామ గ్రామాన నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటిపైనా, జాతీయ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పండగ వాతావరణం కల్పించాలి. క్రీడోత్సవాలు, కవితోత్సవాలు, ముగ్గుల పోటీలు నిర్వహించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు పిలుపునిచ్చారు. జాతీయ భావం ప్రజ్వరిల్లేలా ప్రజలను మేలుకోల్పేలా, స్వాతంత్ర్య సమరయోధులను వారి త్యాగాలను స్మరించుకుంటూ ఉత్సవాలు వేడుకలా జరగాలని పిలుపునిచ్చారు. ఈ కార యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, టిఆర్ఎస్ మంల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, రైతుబందు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌ఆావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల అధికార ప్రతినిధి సంతోష్‌గౌడ్; ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గారే నర్సయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, సర్పంచ్‌లు చెడుపాక కుమారస్వామి, అనిరెడి , యాదమ్మ, నాయకులు, అనిరెడ్డి యాకుబ్‌రెడ్డి, నాగపూరి అశోక్, శ్రీనివాస్, రెడ్డి నాగపూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

<u>చిగురుమామిడి, ప్రభాతవార్త</u>

వివిధ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందికి, కార్మికులకు ప్రభుత్వం జీఓ నెంబర్ 60,64 ప్రకారం 30శాతం జీతాలు పెంచింది. కానీ గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో అతి తక్కువ గౌరవేతనంతో పనిచేసే సిబ్బందికి మాత్రం నేటి వరకు జీతాలు పెంచటం లేదు కాబట్టి ఇప్పటికైనా సిబ్బంది కనీస వేతనం 19,500రూపాయలు చెల్లించాలని కోరుతూ సోమవారం రోజున మండల ఎంపిడీఓ నర్సయ్యకు మండల జీపీ సిబ్బంది అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ గ్రామపంచాయితీల్లో పనిచేసే కారోబార్లు, మల్టీ



పర్పస్ వర్కర్స్, ఇతర సిబ్బంది ఇంటి పన్నులు, నల్ల పన్నులు వసూలు చేయడం, గ్రామ పంచాయితీ రికార్డులు వ్రాయడం, నర్సరీల్లో మొక్కలు సంరక్షణ, డంపింగ్ యార్డుల్లో జరిగే పనులను చూడటం, ప్రజాప్రతినిధులకు, పంచాయితీ కార్యదర్శులకు వారధిలాగా పనిచేస్తున్న తమకు రెండు లక్షల ఇన్సూరెన్స్, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10లక్షల ఎక్స్‌గ్రేషియా, హెల్త్ కార్డులు అంద జేయుట గురించి, ఉద్యోగ భద్రత కల్పించుట, కేటగిరిల వారిగా ఎవరి పనులు వారికి ఉండేట్టుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బింగి గణేష్, వేల్పుల రాములు, బురికి లక్ష్మన్, గడిపె మల్లేషం, గందె అనురాధ, మారెల్ల రాజేష్, వెంకటేషం పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండల నూతన విద్యాధికారిగా శ్రీనివాస్‌రెడ్డి

<u>చిగురుమామిడి, ప్రభాతవార్త</u>



చిగురుమామిడి మండల నూతన విద్యాధికారిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి కార్యాలయంలో బాధ్యతలు సోమవారం రోజున స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు, ఐఆర్‌పీలు, ఎంఆర్‌సీ సిబ్బంది తదితరులు విద్యాధికారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాల్వాతో ఘనంగా సత్కరించారు. విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభారాణి, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతి, రాజేశం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## భగవతిలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం

<u>కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:</u>



ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని స్థానిక భగవతి పాఠశాలలో విధ్యార్థులచే నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి ఆద్వర్యంలో విధ్యార్థులతో జెండాలతో ర్యాలీ నిర్వహించి హర్‌ఘర్ తిరంగా అంటూ అవగాహన కల్పించారు. చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలను ప్రతి విధ్యార్థి విజయవంతం చేయాలని, స్వతంత్ర్యయ సమరయోధులను స్మరించుకోవాలని, వారి త్యాగాల ఫలితమే నేటి అమృత్ మహోత్సవమని తెలిపారు.

## సూరయ్యపల్లిలో జాతీయ జెండాల పంపిణీ

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>



75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ భీముని పుష్ప వెంకటస్వామి ఆధ్వర్యంలో గ్రామంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర ్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని గ్రామంలోని ఇంటింటికి జాతీయ జెండాను పంపిణీ చేసినట్లు సర ్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాడి రాజిరెడ్డి, వార్డు సభ ్యులు రౌతు నరేశ్,సుంకరి ఆశ్లేష్ శ్రీనివాస్, కార్యదర్శి మౌనిక, ఆరెల్లి సతీష్, వడ్లకొండ రాజుతో పాటు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## భావితరాలకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు తెలియాలి

**- జడ్పీచైర్మన్ పుట్ట మధు**

<u>మంథని - ప్రభాతవార్త</u>



సా ్వతంత్ర్య సమరయోధుల త్యాగాలు భావితరాల వారికి తెలియజేసే విధంగా ప్రతి ఒక్కరు తన వంతుగా భాద్యతలను నిర్వర్తించాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం ఆజాదీకా అమృతోత్సవాల్లో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో చేపట్టిన జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మున్సిపల్ చైర్మపర్సన్ పుట్ట శైలజతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75వ సా ్వతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు దేశభకి ్తని పెంపొందించుకోవాలని స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి ప్రాణత్యాగాలు చేసిన వారిని స్మరించు కోవటంతో పాటు వారి జీవిత గాధలను భావితరాల వారికి తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 9 నుండి 22వరకు చేపట్టిన వజ్రోత్సవాల కార్యక్రమాలను మంథనిలో నిర్వహించటం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపెల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సిఐ సతీష్, ఎస్సై వెంకటేశ్వర్, మున్సిపల్ కమీషనర్ శారద, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, పట్టణ అద్యక్షుడు బత్తుల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు కనవేన శ్రీనివాస్, ఆకుల కిరణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి

<u>రామగిరి-ప్రభాతవార్త</u>



ప్రతి ఒక్కరు స్వాతంత్ర పోరాటల్లో పాల్గోన్న త్యాగధనులు సూర్తిని స్మరిస్తూ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయా గ్రామాల సర్పంచులు అల్లం పద్మ, పల్లె ప్రతిమ, గంట పద్మ, కొండవేన ఓదేలు యాదవ్, బుర్ర పద్మ,మైదం కుమార్, పాశం ఓదేలు, ఎండి మంజూర్‌లు మంగళవారం వేర్వురుగా వారి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలోని పంచాయితీ కార్యలయంలో సర్పంచ్ అల్లం పద్మ ఆధ్వర్యంలో 75 సంవత్సరాల స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకొని పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ ఆదేశాలతో జెండా పంపిణీ కార్యక్రమంలో పాల్గోన్న ఎంపిపి ఆరేళ్ళి దేవక్క,జెడ్పిటీసీ శారధ, మండల ప్రత్యేక అధికారి సాయినాథ్‌లు కలిసి జెండాలను పంపిణీ చేశారు. అదే విధంగా మండలంలోని ఆయా రత్నాపూర్, కల్వచర్ల, నాగేపల్లి, బేగంపేట్, ఆదివారంపేట్, రాజాపూర్, లొంక్కకేసరం తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్‌తో పాటు వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వాతంత్ర పోరాటల్లో పాల్గోన్న త్యాగధనులు సూర్తిని స్మరిస్తూ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్, ఎంపిఓ కాటం భాస్కర్, వైస్ ఎంపిపి శ్రీదేవి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి ఆకాష్, ఇంచార్జీ ఏపిఎ మహేష్, తదితరులున్నారు.

## వెంకటేశ్వర స్వామి టెంపుల్‌కి విరాళం

<u>రామగిరి-ప్రభాతవార్త</u>



రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి టెంపుల్‌కి ముక్కెర శోభరాణి-శంకరయ్య దంప ˇతులు విరాళంను మంగళ వారం అంది ంచారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలం లోని నాగేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి టెంపుల్‌కి ఇదే మండలంలోని రత్నాపూర్‌కు గ్రామంకు చెందిన ముక్కెర శోభరాణి-శంకరయ్య దంపతులు రూ,10116 రూపాయలను గ్రామ సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్, మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యానారాయణ గౌడ్ లకు అందించారు. ఈ సందర్బంగా వారి గ్రామస్తులు తదితరులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ వేగొలపు శ్రీనివాస్ గౌడ్, కొండవేన ప్రభాకర్, గద్దల శంకర్, తదితరులున్నారు.

## ఘనంగా యూత్‌కాంగ్రెస్ అవిర్బావ దినోత్సవ వేడుకలు

<u>మంథని - ప్రభాతవార్త</u>



యూత్‌కాంగ్రెస్ 62వ అవిర్బావ దినోత్సవ వేడు కలను మంథనిలో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్బంగా స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాల ఎదురుగా ఉన్న యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ జెండాగద్దెవద్ద యూత్ కాంగ్రెస్ జెండాను మండల అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ గుండెకాయలాగా పనిచేస్తుందని ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన విభాగం యువజన కాంగ్రెస్ అని ఆయన అన్నారు. యువజన కాంగ్రెస్ అనేక మంది నాయకులను దేశానికి అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పెంటరి రాజు, ఎరుకల రమేశ్, ఆరెల్లి కిరణ్,గాజుల నిఖిల్, గువ్వల ప్రశాంత్, తేజపటేల్, ఎరుకల మోహన్, సాయి, బూడిద రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు ఆజీంఖాన్, పేరవేన లింగయ్యయాదవ్, కిషన్, బండారి ప్రసాద్, ఎండి ఆలీం, దొరగోల్ల శ్రీనివాస్, అహేసన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల్లో రెండవ విడత కంటి ఆపరేషన్ 30మందికి లయన్స్ ఐ ఆసుపత్రి రేకుర్తికి మంగళవారం తరలించారు. మొదటి విడతగా 40మందికి ఆపరేషన్ చేసుకుని తిరిగిరాగ మిగతా వారిని మంగళవారం పంపించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండలంలోని గ్రామాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అలిశెట్టి మోహన్, జింక శ్రీనివాస్, నేమూరి సత్యనారాయణ, రెబ్బుటి రాజశేఖర్, గణేష్, భూమేష్, దినేష్, రాజేంధర్,పాల్గొన్నారు.

## కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

<u>పెద్దపలి-ప్రభాతవార్త</u>

కెవిపిఎస్ రాష్ట్ర కమిటీకి నూతనంగా పెద్దపల్లి జిల్లా నుంచి ఎంపికైన యువ నాయకులు నాయకుడు అశోక్, శ్రావణ్‌లు మంగళవారం ముందుగా తన నియమకంకు సహాకరించి వారికి ముందుగా ధన్యావాదలు తెలిపారు. అనతరం వారు మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ సబ్సిడి రుణాలను వేంటనే విడుదల చేయ్యాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రామగిరిలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహాస్వామి ఆలయం నుంచి మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో పాదయాత్రను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యదవ్ ప్రారంభించారు. ముందుగా సుంద్దిళ్ళ నరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను చేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యదవ్ పూజల అనతరం ప్రారంభమైన పాదయాత్ర ముస్త్యాల గ్రామం నుంచి పెద్దంపేట్, సింగిరెడ్డిపల్లె, చందనాపూర్, ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులతో భారీ స్థాయిలో పాదయాత్రను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హాయంలో నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజలనడ్డి విరుస్తుందని ఆరోపించారు వేంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో మండల అధ్యక్షులు, ఆయా నాయకులు ముస్త్యాల క్రిష్ణ, కండె పోశం, విజయందర్ రెడ్డి, రాజమౌళి, యాదగిరి, మచ్చ రవీందర్, జనగామ కృష్ణ, గడ్డం సదానందం బుచ్చి బాబు, రామాస్వామి, తదితర గ్రామాల్లోని ఎంపిటీసీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

### గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు ముందుటాం: కర్ణనాయక్

రామగిరి-ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బానోతు కర్ణ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలను గిరిజన ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఫారెస్ట్ డిజయం, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బానోతు కర్ణ నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సింగరేణి కమ్యూనిటీ హాల్ ఇటీవలే నూతనంగా ఉద్యోగం పొందిన గిరిజన ఉద్యోగులతో కలిసి వేడుకలను నిర్వహించిన ఆయన మాట్లాడుతూ సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం గోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో11 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో 965 బదిలీ గిరిజన వర్కర్ల ఉద్యోగాలను సాధిచామని అన్నారు. అదే విధంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరిచండంలో ఎప్పుడు సంఘం ముందుటుందని, అలాగే ఇటీవలే నూతనంగా ఉద్యోగం పొందిన వారికి ఎదైన సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉద్యోగంలో చిన్నచిన్న ఎదురీతలు తప్పవని వాటిని ఎదురీదుతూ ఉద్యోగంలో అనేక పదోన్నతలు పొందాలని అకాంసంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు హీర్యా, ఆర్జీ3 ఏరియాలోని గిరిజన కమీటి సభ్యులు తదితరులున్నారు.

## చిరుత దాడిలో రేండు దూడేలు మృతి

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మడలంలోని చిక్కుడువాణి పల్లె గ్రామంలో ఈ రోజు తెల్లవారు జామున యాన్ల రామిరెడ్డి మరియు చింతమడక శ్రీనివాస్ యెక్క దూడలపై చిరుతపులి దాడి రేండు దూడ్డేలు మృత్యువాత పడుతుండడంతో ప్రజలు బయంగుప్పిట్లో ఉంటున్నారు ఇలాంటి దాడులు మళీ జరగకుండా ఫారెస్ట్ అదికారులు ప్రత్యేక దృష్టి సారించలని మండల ప్రజలు కోరుతున్నారు

# స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ త్యాగాలు మరువలేనివి

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ త్యాగాలను దేశ ప్రజలుమరిచి పోలేరని వారి త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర యంలో కాంగ్రెస్ ప్రధానులు, ముఖ్యమ ంత్రుల తో దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించగా నేడు పరిపా లిస్తున్న కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్ష/డు సెగ్గెం రాజేశ్ అన్నారు. స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్స రాలు కావస్తున్న తరుణంలో ఆజాదీ కా గౌరవ్ యాత్రలో భాగంగా మంగళవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర యంలో చేపట్టిన పాదయాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య ఉత్సవాల్లో బాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేయటానికి టిపిసిసి పిలుపు మేరకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పాదయాత్రను ఈనెల 9 నుండి 15వరకు పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర యంలో చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పాద యాత్రలో భాగంగా గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజలకు చేసిన సేవలతో పాటు ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నిత్యవసర ధరలు పెరుగుదల,డీజీల్, పెట్రోల్ ధరల పెంపు మొదలైన వాటిపైన ప్రజలకు వివరించటం జరుగు తుందన్నారు. మొదటి రోజు దుబ్బపల్లి, బెస్తెపల్లి, చిల్లపల్లి, సిరిపురం గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజలకు వివరించటం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఈర్ల కొమురయ్య, టిపిసిసి కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, కుడుదుల వెంకన్న, పోలు శివ, పేరవేన లింగయ్యయాదవ్, రావికంటి సతీష్, బండారి ప్రసాద్, కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, అయేసా ఫాతిమా, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, మార్కాక నిహారిక, అయిలి శ్రీనివాస్, మంథని సత్యం, సీమ ంతుల ఓదెలు, వేల్పుల పోచం, బూడిద శంకర్, ఎరుకుల ప్రవీణ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడిఓ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు ప్రారంభం

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మడలంక్రేంద్రములో ఎంపిడిఓ కార్యాలయంలో జేడ్పి వైస్ చైర్మన్ ఎంపిపి ఊట్కురి వెంకటరమణ రెడ్డి సర్పంచ్ కునబోయినా బాగ్యలక్ష్మి బలరాజు జాతియ జేండాలను అందజేశారు జడ్పి వైస్ చెర్మన్ సిద్దం వేణు మాట్లడుతూ.స్వాతంత్రం వచ్చి75 వసంతాలు అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం వజ్రోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు8వ తెది నుండి22 తేదివరకు ప్రతి రోజు ఒక్కోక్క కార్యక్రమాలతో ప్రతి రోజు మండలకేంద్రాలలో మరియు దేశంలోనే చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వాహిస్తునా మన తెలంగాణ రాష్ర్త ముఖ్యమంత్రి కేసిర్ ఆదేశాల మేరకు ఈరోజు జాతియ జెండాలను అన్ని గ్రామలకు పంపిని చెశామని ప్రతి ఒక్కరు గ్రామల్లో ప్రతి ఇంటిపై మువ్వెన్నల జాతీయ జెండ ఎగరవేయ్యాలని అన్నారు స్వాతంత్రం వచ్చి 75వసంతాలు గడుస్తున్నా సందర్భంగాఈ రోజు నుండి22 తెది వరకు ప్రతి రోజు కార్యక్రమాలు ఉంటాయి 11 మరియు 13 తారికులో ర్యాలీలు తీయడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో తేరాస పార్టి మాండల అద్యక్షుడు పల్లే నర్సింహరేడ్డి కడగండ్ల తిరుపతి నవిన్ రెడ్డి ఎస్పై మామిడి మహేందర్ ఎంపీడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

### వేడుకలకు కవ్వంపల్లి సత్యనారయణ

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మడలంకేంద్రంలో మానకోండూర్ నియెజకవర్గ యువజన కాంగ్రెస్138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మానకోండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియెజకవర్గ ఇంచార్జ్.జిల్ల కాంగ్రెస్ అద్యక్షుడు డా కవ్వంపల్లి సత్యానారయణ విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు కాంగ్రెస్ అనుభంద సంస్దలో పని చేసి ఎంతో మందిని దేశరాజకీయలో నాయకులు ఉన్నారని గుర్తుచేసారు ఈ కార్యమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు యస్ యల్ గౌడ్.రవిందర్ రెడ్డి.నియెజకవంర్గంలోని అన్ని మండలాల అద్యక్షులు పసుల వెంకటి.రమణ రెడ్డి.అనంతరెడ్డి.రవింద్రచారి. రత్నకర్. కుంటల శేఖర్.నరేష్ జమాల్.రమణ రెడ్డి.రజనింకాత్ నరేందర్.వీరేశం వినయ్. పాల్గోన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిట వరం

### జెడ్పి వైస్ చెర్మన్ సిద్దం వేణు

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మడలం పోత్తురు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిది నుంచి24000 రూపాయలు మంజూరు అయినా చెక్కును ఈ రోజు పోత్తురు గ్రామం లో జడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు పట్నం లింగయ్యకు అందజేశారు ఆయన మాట్లడుతూ ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేద ప్రజల పాలిట వరంగా మారిందని ప్రతి ఒక్కరికి సహాయం అందుతుదని వేలాది మంది పేద మద్య తరగతి ప్రజలకు యెటా సీఎం సహాయనిది ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు ఈ క్రార్యక్రమంలో స్తానిక సర్పంచ్ సిద్దం శ్రీనివాస్ ఎంపిటిసి పట్నం అశ్విని శ్రీనివాస్ ఉప సర్పంచ్ బండారి పరుశురాములు.పాక్స్ డైరెక్టర్ చెరుకు శ్రీనిహస్ తదితరులు పాల్గోన్నారు

## బండలింగాపూర్, జగ్గాసాగర్ గ్రామాలను రెవెన్యూ మండలాలుగా ఏర్పాటు చేయాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :





మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని బండలింగాపూర్, జగ్గాసాగర్ గ్రామాలను ఆయా గ్రామాల ప్రజల కోరిక మేరకు రెవెన్యూ మండలాలుగా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ యామ రాజయ్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ ఎర్రోల్ల హన్మండ్లుయాదవ్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఆదేశాల మేరకు ఆయన నివాస ఆవరణలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్నో మార్లు రెండు గ్రామాలను రెవెన్యూ మండలాలుగా ఏర్పాటు చేయాలని ప్రనజలు ఆందోళనలు, ధర్నాలు నిర్వహించారాని ఇప్పటికి ఆందోళనలు అగడం లేదని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ రెండు నియోజకవర్గాలను కలిపి సిరిసిల్ల జిల్లాగా ఏర్పాటు చేసినట్లు ఈ రెండు గ్రామాలను రెవెన్యూ మండలాలుగా ఏర్పాటు చేయడం అసాధ్యమేమి కాదని..ప్రజల కోరికను మన్నించి ప్రభుత్వం ఇప్పటికైనా రెండు గ్రామాలను రెవెన్యూ మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇట్టి రెండు గ్రామాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెంట ప్రణయ్, రైసోద్దిన్, కంతి హరికుమార్, రాజ్, ఉదయ్, విమల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆదివాసి దినోత్సవం నిర్వహించబడుతుందని, ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య, మోట సంజీవ్‌లు తెలిపారు. మంగళ వారం పట్టణంలో ఆదివాసీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య, మోట సంజీవ్‌లు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలందరికి ఆదివాసి దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన తెగలను వర్గీకరణ చేసి, ఎబిసిడిలుగా చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సం.లు అవుతున్నా ఆదివాసుల జీవనస్థితిగతుల్లో చెప్పుకోదగిన అభివృద్ధి కనిపించడం లేదని, నేటికి వైద్యం, విద్య, మౌలిక వసతుల కల్పన వంటి వాటికి ఆదివాసీ గ్రామాలు దూరంగానే ఉన్నాయన్నారు. 75ఏళ్ళ స్వాతంత్ర్య భారతదేశంలో ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో పాలకులు మారినా అడవి తల్లిని వదలి బయటకు రావడానికి అదివాసీలు ఇష్టపడరని, కష్టమైనా, నష్టమైనా అడవి తల్లిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మట్ట సంజీవ్, చాట్ల రాజేందర్, బంక శ్రీను, నారే అశోక్, మెట్ట ఆశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.భూమయ్య, ఆదివాసి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో ఆదివాసీ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్టి రిజర్వేషన్లు పెంచి ప్రభుత్వం ఆదివాసులను అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి, తహసీల్దార్, ఎంపిటిసిలు, ఆదివాసీ మండల నాయకపోడు అధ్యక్షుడు కుర్ర గంగాధర్, మట సంజీవ్, దేవేందర్, రాజేష్, వెంకటేష్, చందు, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక యూత్ కాంగ్రెస్

**- కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక యూత్ కాంగ్రెస్ అని కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని రీగల్ షూమార్ట్ వద్ద రామగుండం నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ హాజరై జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పంచి వేడుకలను చేపట్టారు. రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు యువ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ నిజీమోద్దిన్, కార్పొరేషన్ అధ్యక్షులు సతీష్, మహేష్, సాయి కిరణ్, రమేష్, జ్యోతి, సురేష్, ప్రశాంత్, శ్రీకాంత్, అజయ్ తదితరులున్నా రు.

## సింగరేణి కార్మికులకు 35శాతం లాభాల వాటా చెల్లించాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



2021-22 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ గడించిన వాస్తవ లాభాలను ప్రకటించి వెంటనే కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పిలుపునిచ్చారు. బిఎంఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మంగళవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని డాక్టర్లకు, వైద్య సిబ్బంది రాఖీలను కడుతూ ప్రాణాలను ఫణంగా పెట్టి జాతీయ సంపదను వెలికి తీస్తున్న సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. సింగరేణి కార్మికులు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, వెంటనే యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించి వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, పెండం సత్యనారాయణ, తాట్ల లక్ష్మయ్య, వై.కోటయ్య, ఆరెల్లి శ్రీకాంత్, మాదాసు రవీందర్ తదితరులున్నారు.

## అనారోగ్యంతో మాజీ కౌన్సిలర్ మృతి

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



పట్టణానికి చెందిన 24వ వార్డు మాజీ కౌన్సిలర్ తాళ్ళపల్లి లక్ష్మి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిదులు తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తపరిచారు.

## ఖనిలో కాంగ్రెస్ శ్రేణుల భారీ పాదయాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్వతంత్ర భారతవని 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఆజాది గౌరవ పాదయాత్రను మంగళవారం గోదావరిఖని పట్టణంలో చేపట్టారు. కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం ఖని ప్రధాన చౌరస్తా నుంచి లక్ష్మీనగర్, కళ్యాణ్ నగర్ వ్యాపార కూడళ్ల మీదుగా ఈ పాదయాత్రను కొనసాగించారు. యాత్ర ముగిసిన అనంతరం కార్యకర్తలతో కలిసి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ భోజనం చేశారు. కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, ఎండి.ముస్తాఫా, ఎండి.రహీం, పెండ్యాల మహేష్, ఎంచర్ల మహేష్, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం

**వీర్నపల్లి ప్రభాతవార్త :**



వీర్నపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులకు బస్సుపాస్‌ల కొరకు ఆర్థిక సహాయం లయన్ క్లబ్ అఫ్ ఎల్లారెడ్డిపేట రాధారావు సత్యం మంగళ వారం అందజేశారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ మండలంలోని నిరుపేదల విద్యార్థిని విద్యార్థులకు దాదాపు 200 మందికి బస్‌పాస్‌ల కోరకు 10వేల రుపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వంగాల రవీందర్,సెక్రటరీ పయ్యావుల రామచంద్రం,జోన్ చైర్మన్ నంది కిషన్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ బాధ్యులు చెన్నోజు పురుషోత్తం,రావుల ముత్యం రెడ్డి, పొన్నవేని రాజు, వనం ఎల్లయ్య,పెంజర్ల శ్రీనివాస్,ఉపాధ్యాయులు తీగల దేవేందర్,కదిరె శ్రీనివాస్ ఆర్టీసి కండక్టర్ జలందర్,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి పై మువ్వన్నెల జెండా ఎగురాలి

**-జడ్పీ అధ్యక్షురాలు అరుణ**

కోనరావుపేట,ప్రభాతవార్త



75 వసంతాలను పూర్తి కావడంతో ప్రతి ఇంటి పై మువ్వన్నెల జెండాలను ఎగురవేయాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఎంపీపీ చంద్రయ్యతో కలిసి ఇంటింటికి జెండాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం గర్వించేలా వజ్రోత్సవాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. ప్రపంచ దేశాలు గౌరవించేలా మన దేశ భక్తిని చాటాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వ్యవహరించి, ఈ మహోత్సవంలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం జెండాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్ పోకల రేఖ,ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య,ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## జాతీయ జెండాలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో పట్టణంలోని 19,21,26వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే కల్వకుంట్ల ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పట్టణ ప్రజలకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఈరోజు నుండి 22వరకు ప్రతిరోజు భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవా కార్యక్రమాలు ఉంటాయని దీనిని పట్టణ ప్రజలు అందరూ జరుపుకోవాలని ఇది మరుపురాని కార్యక్రమం అని తెలిపారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు లక్ష్మీరాజేశ్వర్‌గౌడ్, భీమనాతి భవాని సత్యం, ఒజ్జల శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా మొహర్రం వేడుకలు

**- వీధుల్లో పీరీల ఊరేగింపు - మతాలకు అతీతంగా మొక్కులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలో మొహర్రం పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముస్లింలు, హిందువులు కలిసి పీరీలను పట్టణంలో ఊరేగించారు. తమ ఇండ్ల వద్దకు వచ్చిన పీరీలకు ఇండ్లలోని వారు మొక్కులు చెల్లించుకోగా, సాయంత్రం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్దకు పీరీలన్ని చేరుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు పీరీలను దర్శించుకునేందుకు ఇక్కడకు వచ్చారు. దీంతో ఆ ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా భక్తులు పీరీలకు మొక్కులు చెల్లించుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తోపాటు, పలువురు కార్పొరేటర్లు పీరీలకు మొక్కులు చెల్లించుకున్నారు. కాగా మొహర్రం పండుగ వేడుకలను ముస్లిం, హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ కేంద్రంలో మొగురం ప్రశాంత్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మానకొండూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర)2009-2010పాఠశాలలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి బాధిత కుటుంబానికి మేమందరం ఉన్నామంటూ ప్రవాంత్ తల్లిని మంగళవారం ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి స్నేహితులందరూ కలిసి రూ.పదివేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ చేసిన గడ్డం నాగరాజు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో పోగుల శంకరయ్య ఇటీవల మృతి చెందాడు. మంగళవారం బీజేపీ మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబానికి 50కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, బీజేపీ నాయకులు లక్ష్మీనాచారి, కంది రాజిరెడ్డి, ఉప్పు సాయినితీష్, గడ్డం రాజిరెడ్డి, చిన్న భూమయ్య, ఉప్పు తిరుపతి, ఎడ్ల గంగయ్య, మంద శ్రీధర్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటింటా జాతీయ పతాకాన్ని ప్రజలు ఎగర వేయాలి

### -మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాలల్లో భాగంగా మండలంలోని ప్రతిపల్లెలో ఇంటింటా జాతీయ పతాకాన్ని ప్రజలు ఎగరవేయాలని మానకొండూర్ జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మానకొండూర్ గ్రామ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు జాతీయ జెండా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ పాల్గొని జాతీయ జెండాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్యదర్శన్‌రావు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుండేటి రవి(47)అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు మంగళవారం తెలిపారు. ఉదయం మృతుడు కుటుంబ సభ్యులతో మాట్లాడుకుంటు టీ తాగుతున్నాడు, ఇంతలో ఒక్కసారిగా ఛాతీ నొప్పి వస్తుందని రవి కుటుంబ సభ్యులకు తెలుపగా వెంటనే కరీంనగర్ కు చికిత్స కోసం రవి ని తరలిస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటుతో మృతి చెందినట్లు 108వాహనం సిబ్బంది తెలిపారు. మృతుడు రవి కూలీ పని చేసుకుంటూ జీవిస్తుండేవాడు. రవి గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోధనలు పలువురిని కంటతడి పెట్టించాయి. నిరుపేద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ అధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాష్ట్రీయ స్వయం సేవక్ అధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను మంగళవారం సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ్ సంసర్క ప్రముఖ్ ఎన్నమనేని అశోక్ రావు రాఖీ పౌర్ణమి ఉత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఇతిహాసాన్ని చెప్పడం జరిగింది. రాఖీ పౌర్ణమి ఉత్సవం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బౌద్ధిక ప్రముఖ్ మ్యాన రాంప్రసాద్, నగర కార్యవాహ కొండి సురేందర్ ,మడుపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -రంగపేట సర్పంచ్ గోపు పావని

మానకొండూర్, ప్రభాతవార్త:



వర్షాకాలంలో వచ్చే వాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంగపేట సర్పంచ్ గోపు పావనిశ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రంగపేట గ్రామంలో వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో గ్రామంలోని పలువురి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా జీవిస్తామని తెలిపారు. బూస్టర్ డోస్‌ను ప్రతి ఒక్కరు వేసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఎవరికైన జ్వరం, దగ్గు ఇతర వ్యాధులతో బాధపడితే వెంటనే వైద్యసిబ్బంది సలహా మేరకు వైద్య పరీక్ష నిర్వహించుకోవాలని సూచించారు. వైద్యసిబ్బంది గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజలకు వాధ్యులపట్ల అవగాహన కల్పించాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజిత్, ఏఎన్ఎం మారియా, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నుస్తులాపూర్‌లో తిరంగా ర్యాలీ

తిమ్మాపూర్,ప్రభాతవార్త :

స్వాతంత్య్రం సిద్ధించి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వాతంత్య్ర వజ్రోత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్‌లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. భారత్‌మాతాకీ జై నినాదాలతో నుస్తులాపూర్ మార్మోగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అందరిలో జాతీయ భావం పెంపొందించేలా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 22వరకు వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రోజుకో కార్యక్రమంలో అందరిలో జాతీయ భావం పెంపొందిస్తామని, స్వాతంత్య్ర సమరయోధుల గురించి అవగాహన కల్పిస్తామన్నారు.

## తాడికల్‌లో మొహర్రం వేడుకలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మసీదులో తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి చివరి రోజైన మంగళవారం పీరీలను నిమజ్జనం చేశారు. మొహర్రంతో ఇస్లాం నూతన సంవత్సరం మొదలవుతుందని నిర్వాహకులు తెలిపారు. కులమతాలకతీతంగా గ్రామస్తులు మొహర్రం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో సర్పంచ్ కీసర సుజాత సంపత్, ముస్లిం పెద్దలు మహమ్మద్ రఫీ, సాయివెల్లి అన్వర్‌భాషా, గ్రామస్తులు తదితరులున్నారు.

## మెగా టెక్‌టైల్స్ పార్కు ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ప్రకటించిన మోగ టెక్‌టైల్స్ పార్కును సిరిసిల్లలో ఏర్పాటుకు ప్రభుత్వనికి నివేదిక అందించాలని ఓబిసి మోర్చా రాష్ట్ర కారాయ్యలయ కార్యదర్శి గౌడ వాసు అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యాయల కార్యదర్శి వాసు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ప్రదాని మెడి ప్రకటించిన తెలంగాణకు మోగ టెక్‌టైల్స్‌ను మంజూరు చేయడం జరిగింది. చేనేత జౌళి శాఖ మంత్రి కేటీఆర్ సిరిసిల్లకు వచ్చేల నివేదిక అందించాలని అన్నారు. గతంలో టెక్‌టైల్స్ పార్కును మంజూరు చేయడం జరిగిందన్నారు. సిరిసిల్లలో ఎక్కువ శాతం పద్మశాలి సామాజిక వర్గం ఉన్నందున మోగ టెక్‌టైల్స్‌ను ఏర్పాటుకు ప్రభుత్వనికి నివేదికలో తెలియాజేయాలని అన్నారు. వరంగల్‌కు కాకతీయ మెగటెక్‌టైల్స్ పార్కు ఏర్పాటు చేసిన అక్కడ ఎలాంటి అభివృద్ధి జరుగలేదని కేవలం 2 సంస్థలు మాత్రమే ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ గుడూరి భాస్కర్, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ నాగుల శ్రీనివాస్, ఓబిసి జిల్లా ప్రదాన కార్యదర్శి గుండెల్లి వేణుగోపాల్, ఓబిసి పట్టణ అద్యక్షుడు శ్రీగాథ మైసయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## ఇంటింటికి జాతీయ జెండా పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జాతీయ జెండాలు ప్రతి ఇంటింటిపై ఎగరవేయాలని సిఎం కేసిఆర్ అదేశాల మేరకు పట్టణంలోని 3వార్డులో జెండా లను పంపిణి మంగళవారం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగస్టు 8 నుండి 22 వరకు భారత స్వాతంత్య్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలనను రాష్ట్ర మంతల నిర్వహించేలా అధికారులకు ప్రజాప్రతి నిధులు అన్ని రకాల దిశ నిర్దేశాలను చేస్తూ భారత దేశ స్వాతంత్య్ర దినోత్సవాలు యొక్క ప్రాముఖ్యతను తెలిపారని అన్నారు. మున్సిపల్ పరిధిలోని 28వేల పైచిలుకు గృహాలకు ప్రతి ఇంటికి జెండాను పంపిణి చేయడం జరుగుతుందని, అందుకు తగు సిబ్బందిని నియమించి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫిసర్ ప్రవిణ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**13,14,వార్డుల్లో జెండాల పంపిణి**

భారత స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని ప్రభుత్వ అదేశాల మేరకు 14వార్డు కౌన్సిలర్ అడ్డగట్ల మాదవి వార్డు ప్రజలకు పంపిణి చేశారు. 13వార్డు కౌన్సిలర్ జాగిరి శైలు శ్రీకాంత్ ఇంటింటికి జెండాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డగట్ల మురళి, వార్డ్ ఆపీసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర భారత కీర్తిని దశదిశలా చాటిచెప్పాలి

### - సర్పంచ్ సముద్రాల రమేష్

ముత్తారం, ప్రభాతవార్త.




75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా చేపట్టి స్వతంత్ర భారత కీర్తిని దశదిశలా చాటిచెప్పాలని సర్పంచ్ సముద్రాల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మంపల్లి గ్రామంలో ప్రతి ఇంటింటికి సర్పంచ్ సముద్రాల రమేష్ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాలని, జాతీయ సమైక్యతను చాటాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అంతేగాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుద్ధార్తి నరేష్, ఎంపిటిసి అల్లం తిరుపతి, తెరాసా మండల ఉపాధ్యక్షుడు వెల్పుల శ్రీశైలం, పాలక వర్గ సభ్యులు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలున్నారు.

# నేటితో ముగిసిన ఎమ్మార్పిఎస్ రిలే నిరాహారదీక్షలు

### వర్గీకరణ సాధనకు మందకృష్ణన్న అడుగులో అడుగై ఉద్యమిద్దాం ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వినర్ దుమాల గంగారాం.

జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలు నేటితో 20వ రోజుకు దీక్షను కొనసాగించారు. అనంతరం గంగారాం మాట్లాడుతూ వర్గీకరణ మాదిగ జాతి చిరకాల ఆకాంక్షని, బాబాసాహెబ్ అందించిన రిజర్వేషన్ల ఫలాలు ఎస్సిలలో ఉన్న 60 కులాలకు జనాభా దమాషా ప్రకారం న్యాయ బద్దంగా అందాలని కాని ఉమ్మడి రిజర్వేషన్



విధానం వలన చైతన్య వంతులైన మాలలె రిజర్వేషన్ ఫలాలు దోచుకున్నారని మండిపడ్డారు. బిజెపి మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని నమ్మించి ఎనిమిది యేండ్లయిన అధికారం ఉండి కూడా పార్ల మెంట్లో బిల్లు పెట్టకుండా అన్యాయం చేస్తుందని 8యేండ్లు ఎదురు చూశాం, ఇంకా ఎంత కాలం ఎదురుచూడాలని ప్రశ్నించారు. బిజెపికి ఇచ్చిన మాటకు కట్టుబడి నైజం విశ్వసనీయత విలువలు ఉంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట సమావేశాల్లోనే ఎస్సి వర్గీకరణకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. కీలక సమయంలో మాదిగ జాతి మొత్తం ఏకం కావాలని జాతి ఉద్యమ అధినేత మందకృష్ణ మాదిగ అడుగులో అడుగై హక్కుల సాధనకు ఉద్యమాన్ని ఉదృతం చెయ్యాలని, నేటితో నిరాహార దీక్షను ముగిస్తూ, రేపు జిల్లా కలెక్టరుకు వినతి పత్రం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ప్రచార కార్యదర్శి బొనగిరి కిషన్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి శ్రీను, జిల్లా సీనియర్ నాయకులు దుమాల గంగాధర్, ధర్మపురి నియోజక వర్గ ఇంచార్జి దీకొండ మహేంధర్, ఎనుగందుల మోహన్, గిరిధర్, పెగడపల్లి మండల ఇంచార్జి నలువాల వినోద్, గొల్లపెల్లి మండల యువసేన ఇంచార్జి అరికిల్ల రాజేష్, దుముల రాజయ్య

## ఎల్ఎం కొప్పుల ట్రస్టు ద్వారా మరిన్ని సేవలు

### - మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, ప్రభాతవార్త :



ఎల్ఎం కొప్పుల ట్రస్టు ద్వారా గత కొంతకాలంగా ఎన్నో సేవాక ఆర్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం వెల్గటూర్ మండలం రాజారాంపల్లి గ్రామంలో ట్రస్టు ద్వారా 40 నిరుపద వాహనాల డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. దఫాల వారీగా మరిన్ని డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించనున్నట్లు ఆయన తెలిపారు ఈ ట్రస్టు ద్వారా హెల్త్ క్యాంపులు, ఉచితంగా అంబులెన్స్ సేవలు, నిరుద్యోగులకు ఉచిత కోచింగ్‌లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎల్లవేళలా ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ఉచిత ప్రజా సేవలో పాల్గొంటున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రిగా అవకాశం రావడంతో నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నట్లు రాబోయే రోజుల్లో ప్రజల్లోనే ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, జడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, యేలేటి క్రిష్ణారెడ్డి, తహశీల్దార్ రమేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు గాధం భాస్కర్, సింహాచలం జగన్, జూపాక కుమార్, ముగాల సత్యం, కుమ్మరి వెంకటేష్, పడిదాం వెంకటేష్, పొడేటి రవి, ఆటో డ్రైవరు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడిలో దొంగతనానికి పాల్పడిన దొంగ అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో ఎల్లమ్మ ఆలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ తెలిపారు. ఎల్లమ్మ ఆలయం తాళాలు పగులగొట్టి హుండీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని వేములవాడ నంది కమాన్ వద్ద పట్టుకొని అతి వద్ద నుండి దొంగిలించిన నగదుతో పాటు మోటార్ సైకిల్ స్వాధీనపరుచుకొని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు. తప్పనిసరిగా తమ ఇండ్ల ముందు మరియు వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే దొంగతనాలను అరికట్టవచ్చని తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

### ఘనంగా మొహర్రం వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం పండుగ నిలు స్తుందని, కుల, మతాలకతీకంగా మొహర్రం వేడుకలను పట్టణంలో ఘ నంగా నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజుల పాటూ ఘనంగా వేడుకలను నిర్వహించుకొని చివరి రోజు మంగళవారం స్థానిక శ్రీవేంకటేశ్వర ఆలయం నుండి గాంధీరోడ్ మీదుగా పీరీలను డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకురాగా, చిన్నాపెద్దా తేడా లేకుండా ప్యాలాలు చల్లి, కుడకలు పేర్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పులి వేశాధారణ వేసిన యువకులు పీరీల వద్ద నృత్యాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మద్దుల చెరువు ప్రాంతంలో పీరీలను నిమజ్జనం చేశారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



శ్రావణ మంగళవారం మూల నక్షత్రం సంధర్భంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో లక్ష కుంకుమార్చన, సహస్ర నామాల కార్యక్రమం బ్రహ్మ శ్రీ పారువెళ్ల ఫణిశర్మ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. దాదాపు 200 మంది మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాచం రాజేశ్వర్, కోశాధికారి బొల్లం శ్రీనివాస్, సంకష్ట కన్వీనర్, డైరెక్టర్ రాచమల్ల భద్రయ్య, ఆలయ డైరెక్టర్ పాల్తెపు మల్లిఖార్జున్‌లు పాల్గొన్నారు.

## 16 రోజులకు చేరిన వీఆర్వోల సమ్మె

ప్రభాతవార్త,ఎలిగేడు :



తమ సమస్యల పరిష్కరం కోసం వీఆర్వోలు చేస్తున్న సమ్మె 16వ రోజుకు చేరింది. ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చేంతవరకు సమ్మె చేస్తామని వీఆర్వోల మండల అధ్యక్షుడు రాజ్యబలి అన్నారు. మా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు దివ్యభారతి అప్రోజు రాజశేఖర్, శంకర్, ఓదెలు, నాగరాజులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం

ప్రభాతవార్త,ఎలిగేడు :



ఎలిగేడు మండలం రాములపల్లి గ్రామానికి చెందిన రేవెల్లి రాజయ్య ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణించగా మంగళవారం నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందించి దాతృత్వాన్ని చాటుకున్నాడు. వీరి వెంట టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా శ్రావణ మాస వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణం లోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మాసం రెండవ మంగళ వారం దామోదర ద్వాదశిని పురస్కరించుకొని అన్నపూర్ణమాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు మంగళగౌరీ వ్రతం, అమ్మవారికి అభిషేకం వైభవంగా నిర్వహించారు. అలాగే కల్వగడ్డ ప్రాంతంలోని ఆంజనేస్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ గుంటుక జ్ఞానేశ్వర్, మాజీ ధర్మకర్తలు రాజయ్య, హరీష్, గంగనర్సు, శ్యాంసుందర్, శ్రీకాంత్, ఈఓ సుదర్శన్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాల పంపిణీ

ప్రభాతవార్త,ఎలిగేడు :



ఆజిదిక అమృత మహోత్సవంలో భాగంగా ఔర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల గడుస్తున్నందున ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేయాలని అధికారులు సూచించారు.

## మచ్చబూదమ్మ కుటుంబానికి 5 ఆర్థిక సహాయం

ప్రభాతవార్త,ఎలిగేడు :



మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన మచ్చబూదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం ఉండడానికి ఇల్లు కూడా లేదని తన అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష మంగళ వారం వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 ఆర్థిక సహాయన్ని అందించారు. తల్లితండ్రి మరణించడంతో ఇద్దరు ఆడపిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని దాతలు ముందుకు వచ్చి వారి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈమె వెంట జిల్లా ఇన్చార్జి గొట్టే రాజు సీనియర్ నాయకుడు కాంపల్లి బాబు, రియాజ్, రమేష్, అజయ్, సాగర్‌లు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం సందర్శన


రామడుగు, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని విద్యానగర్ అంగన్‌వాడీ కేంద్రం 2ను మంగళవారం బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా లేక అక్కడ పిచ్చి మొక్కలు పెరిగి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, దీంతో గర్భిణీ స్త్రీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి పిచ్చి మొక్కలను శుభ్రం చేసి ప్రహారీ గోడ నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల హెల్త్ కో ఆర్డినేటర్ అనుపురం పర్శరామ్, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఇంటింటికి జ్వరం..ఇబ్బందుల్లో జనం

మొదటి పేజీ తరువాయి





కోనరావుపేట మండలంలోని 28 గ్రామాలుండగా, అందులోని అన్ని గ్రామాల్లో జనం జ్వరాలతో బాధపడుతున్నారు. సీజనల్ వ్యాధులు, చలి జ్వరం, టైఫాయిడ్,వైరల్ ఫీవర్లు ఎక్కువగా వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. వీటితో చిన్న పిల్లలు,వృధులు ఎక్కువగా సమస్యలు ఎదుర్కొంటున్నారు.

**ప్రైవేట్ వైపు పరుగులు..:** రెండు రోజులుగా ముసురు అందుకోవడంతో మండలంలో జ్వరాల పీడుతులు సంఖ్య పేరుగుతొంది. ఇంటిలో ఇద్దరు, ముగ్గరు చొప్పున సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నా వారే కనిపిస్తున్నారు. ప్రభుత్వ దవాఖానలో ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేస్తున్నప్పటికి గ్రామీణ వైద్యుల సూచనల మేరుకు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరుతున్నారు. అయితే సాధారణ జ్వరాలకు కూడా డెంగ్యూ, ఇతర వ్యాధుల పేరు చెప్పి అందినకాడికి దండకుంటున్నారు. వేల రూపాయాల్లో బిల్లులు వసూలు చేస్తున్నా, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**పారిశుద్ధ్యలోపంతో ..:** ఈ వాన కాలం ఇంటి పరిసరాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో జ్వరాల బారిన పడుతున్నారు. గ్రామ పంచాయతీలు ఎప్పటికప్పుడు రోడ్ల పై నిలిచిన నీరు లేకుండా చేసేందుకు చర్యలు తీసుకోవడం లేదు. తద్వారా దోమలకు, ఈగలకు నిలయాలుగా మారి ఆ ప్రాంతవాసులు రోగాల బారిన పడుతున్నారు. మురికి కాల్వల శుభ్రం, బ్లీచింగ్ పౌడర్‌లు వేయకపోవడం, అదేవిధంగా వాటర్ ట్యాంక్‌లను క్లోరినేషన్ చేయకుండా వదిలివేయడంతో జనం జ్వరాల బారిన పడుతున్నారు. ప్రతి ఇంటిలో జ్వరపీడితులు ఉన్నారంటే, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచకపోవడమే కారణంగా నిలుస్తుంది. ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది ఉన్నప్పటికి జ్వర పీడుతులను గుర్తించి, వారికి నివారణ మాత్రలు ఇవ్వకపోవడం పై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. కేవలం ఆరోగ్య ఉప కేంద్రం వద్దకు వస్తేనే జ్వరం మాత్రలు ఇస్తున్నారని, ఆరోగ్య కేంద్రం లేని గ్రామాల్లో ఆ ఊసే కనినిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో వెళ్లకుండా జ్వరపీడుతులను గుర్తించకపోవడం, వారికి కావాల్సిన వైద్య సేవలను అందించకపోవడంతోనే పట్టణాల్లోని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి బాధితులను గుర్తించి, వైద్య సేవలందించాలనీ బాధితులు వేడుకుంటున్నారు.

# దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర కీలకం

- కులమతాలతో దేశాన్ని విభజించే కుట్ర - పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో పొన్నం పాదయాత్ర ప్రారంభం

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** భారత దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్భంగా ఏఐసిసి పిలుపు మేరకు ఆజాదీకా అమృత్ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లిని దర్శించుకుని పొన్నం ప్రభాకర్ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సంధర్భంగా పొన్నం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కనిపించని పార్టీలు నేడు రాజకీయ పబ్బం గడుపుకోవడానికి వేడుకలు నిర్వహిస్తున్నాయని విమర్శించారు. ఈ పాదయాత్రలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలకు తెలియజేస్తానని అన్నారు. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పోరాటం చేయడానికే ఈ పాదయాత్రను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అమలు కాని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేస్తానన్నారు. . ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి దేశంలో త్రాగు, సాగునీటి అవసరాలను తీర్చి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడిందన్నారు. దేశానికి ఆయువు పట్టు అయిన గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడి తెలంగాణ రాష్ట్ర సాధనలో అధిష్టానాన్ని ఒప్పించడంలోఇక్కడి నాయకులు చేసిన త్యాగాలను ప్రజలు గుర్తించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా సిట్టింగ్ స్థానాల్లోని ప్రజాప్రతినిధులు చనిపోతే ఉప ఎన్నికలు వచ్చేవని, కానీ అందుకు భిన్నంగా బిజెపి పార్టీ ఉప ఎన్నికలను ప్రోత్సహిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. దేశం కోసం ధర్మం కోసం.. పోరాడే బిజెపి పార్టీ దేశంలో కులమతాల చిచ్చు ఎందుకు రాజేస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ ఆకాంక్షను అవమాన పర్చిన పార్టీ బిజెపి అని ఆరోపించారు. 75 ఏళ్ల స్వతంత్ర్య భారతంలో దేశం సాధించిన అభివృద్ధిలో



కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. ఆగస్టు 9 నుంచి 18 వరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. పాదయాత్రో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం చేకూర్చేందుకు ఈ పాదయాత్ర ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని ఆశాబావం వ్యక్తం చేశారు. మొదటి రోజు గంభీరావుపేట పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ప్రారంభమైన పాదయాత్ర గొరింటాల, గజసింగారం, నాగంపేట, సముద్రలింగాపూర్, తిమ్మాపూర్, సత్యపైల దర్గా, రాచర్ల బొప్పాపూర్, ఎల్లారెడ్డిపేట వరకు 14 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగింది. బుధవారం ఎల్లారెడ్డిపేట నుంచి పెద్దూరు వరకు 16 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగనుంది. పాదయాత్రలో , నియోజకవర్గ ఇంచార్జిలు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, బల్మూరి వెంకట్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తదితరులున్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయునికి గవర్నర్ సిజెఐ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన తెలుగు పండితుడు వల్లంపట్ల గిరీష్ కుమార్ రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. వీరు తెలుగు సాహిత్య పరిశీలనలో భాగంగా కరీంనగర్ జిల్లా నవలా సాహిత్యం–జనజీవణ చిత్రణ అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని పరిశోధన చేసినందులకు 2021 డిసెంబరులో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి పట్టా పొందారు. గత నాలుగు రోజుల క్రితం జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం 82వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సుందర రాజన్, సుప్రీంకోర్టు ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణల చేతుల మీదుగా గిరీష్ కుమార్ ను సహచర ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువర్గం, కుటుంబ సభ్యులు అభినందించారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు

- పీరిల ఊరేగింపు
- పీరిలను దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జి, భూపాలపల్లి జడ్పి చైర్ పర్సన్



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** మండలంలో ఘనంగా మొహర్రం వేడుకలు జరిగాయి. గ్రామ గ్రామాన పీరీల ఊరేగింపు కొనసాగింది. సాయంత్రం గ్రామ కేంద్రాల వద్ద పీరీల ఒకవద్దకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. మండలంలోని గుండాదర గ్రామంలో పీరీలను ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జి నసీమ సుల్తానా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రతి మొహరంలో గుండారంలోని పీర్లను దర్శించుకోవడం ఆనవాయితీని తెలిపారు. కాగా పీరీల వద్ద ఆమె దట్టీలు సమర్పించి స్వామివారికి చత్రిలను అందజేశారు. ఆమె వెంట కుటుంబ సభ్యులు సులేమాన్ ఖాన్, అయాన్ ఖాన్, మజీద్ ఖాన్, గౌస్ ఖాన్, రిహాన్ తదితరులున్నారు. మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో పీర్లను భూపాలపల్లి జడ్పి చైర్ పర్సన్ శ్రీ హర్షిణి రాకేష్ దర్శించుకున్నారు. ఆమె వెంట పలువురు నాయకులున్నారు.

# గల్ఫ్ కార్మికులకు సేవలు అందించినందుకు జగిత్యాల వాసి నరేంద్ర పన్నీరుకు డాక్టరేట్

- పాండిచ్చేరిలో డాక్టరేట్ ప్రధానం

**జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త:** జగిత్యాల పట్టణంలోని తారకరామానగర్ కాలననీకి చెందిన ప్రవాస భారతీయులు నరేంద్ర పన్నీరుకు పాండిచ్చెరిలో జరిగిన ఇంటర్నేషనల్ పీస్ కాన్ఫరెన్స్‌లో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు సోషల్ సర్వీస్ అండ్ హ్యూమనిటీ విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. కగా నరేంద్ర లోగడ గల్ ఫ్ లోని సుల్తానేట్ ఒమాన్‌లో వ్యాపారవేత్తగా స్థిరపడి కార్మిక విసాలపై వచ్చి ఇస్లామిక్ కారి ్మక చట్టాలు తెలియక ఇరుక్కుపోయిన వారికి అక్కడి చటా ్టల పట్ల అవగాహన కల్పిస్తూ ఒమన్ తెలంగాణ ఫ్రెండ్స్ అనే సంస్థను స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాలలో నిర్మాణాత్మక సేవలను కొనసాగిస్తున్నారు. కరోనా విపత్తులో హెల్ప్ డెస్క్ ప్రారంభించి బాదితులకు రోజువారి సరుకులు అందించడం ఒమాన్ ప్రభుత్వ అధికారుల సహాయంతో విశేషమైన సేవలు అందించి అపారమైన మానవీయతను చాటడమే కాకుండా ఎల్ల ్లలు ఎరుగక భారత్ సహా వివిధ దేశాల్లో ఉన ్న తమ సహచారులు కరోనా బాదితులకు అందించిన సేవలను గుర్తించి ప్రశంసాపత్రాలను అందించి యువతలో ఆదర్శబావాలు పెంపొందించుటలో ము ందున్నారు. అలాగే తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ మిడిలిస్ట్ దేశాల కన్వీనర్‌గా, పూసల చైతన్య, వేదిక తెలంగాణ రాష్ట్ర గౌరవ అద్యక్షులుగా సెవలందిస్తున్నారు. కాగా చిన్నతనం నుండే కషా ్టలు ఎన్నున్న నాయకత్వ లక్షణాలను, జాతీయత భావాలను పునికి పుచ్చుకున్న నరేంద్ర సేవలను గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టర ే ప్రధానం చేయడం పట్ల చిన్ననాటి మిత్రులు న్యాయవాది బిజేపి నాయకులు భూమి రమణ, ముస ్కరి బాలాజి, ఆముద భాస్కర్, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లాల జయపాల్,. జగిత్యాల ప్రెస్ క్లబ్ అద్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, పాత్రికెయులు ఆముద లింగారెడ్డి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర జగిత్యాల ప్రాతికేయులతో మాట్లాడుతూ తాను చేసిన సేవలకు గానూ గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం ఎనలేని ఆనందాన్ని, సంతృప్తి ఇచ్చిందని తన జీవితంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఇకమీదట సేవాకార్యక్రమాలను మరింత బాద్యతతో కొనసాగిస్తానని నరేంద్ర పన్నీరు పేర్కొన్నారు. కాగా నరేంద్ర పన్నీరుకు డాక ్టరేట్



# నరనరాన దేశభక్తి ఉప్పొంగేలా వజ్రోత్సవ వేడుకలు

**- దేశ సమైక్యతను దెబ్బతీసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**- తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** నరనరాన దేశక్తి ఉప్పొంగేలా వజ్రోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. కులాల పేరిట, మతాల పేరిట చిచ్చు పెట్టి రెచ్చగొట్టే కుట్రల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, దేశ భక్తిని, జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్విసప్తాహం పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మహాత్మ గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేశారు. అనంతరం మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వేచ్ఛా స్వతంత్రాలకు గుర్తుగా శ్వేత పావురాలు, రంగు రంగుల బెలూన్లను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సముపార్జన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర ఏ ఒక్క కులం వారితోనో, మతం వారితోనో, జాతితోనో రాలేదని, అన్ని వర్గాల ప్రజలు బ్రిటీష్ వారిపైన చేసిన తిరుగుబాటు వల్ల వచ్చిందని అన్నారు.

**దేశభక్తి భావం... ఉన్నత సమాజానికి మార్గం..:** ప్రతి పౌరుడు దేశం పట్ల, సమాజం పట్ల భక్తి భావాన్ని కలిగి ఉన్నప్పుడే ఉన్నత సమాజాన్ని మనం చూడగలమని ఎమ్మెల్యే చందర్ అన్నారు. మంగళవారం స్థానిక రాజేష్ థియేటర్‌లో ప్రదర్శిస్తున్న గాంధీజి చిత్రాన్ని ఆయన వీక్షించారు. స్వాతంత్రోద్యమ కాలంలో ఆత్మ బలిదానాలకు పాల్పడిన మహానీయులను మరల స్మరించుకోవడానికి స్థానిక థియేటర్లలో గాంధీజీ జీవిత చరిత్ర నేపథ్యంగా సినిమా ప్రదర్శించబడుతోందని అన్నారు.



**గాంధీజీ కలలకు ప్రతిరూపాలు... కెసిఆర్ సంక్షేమ పథకాలు..:** దేశ జాతిపిత గాంధీజీ కలలుగన్న భారతా వని నిర్మాణానికి ప్రతి రూపకంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ఎమ్మెల్యే చందర్ అన్నారు. స్వతంత్ర వజ్రోత్సవాల ద్విసప్తాహ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లోని క్రిష్ణానగర్‌లో త్రివర్ణ పతాకాలను ఎమ్మెల్యే చందర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, ఉత్సవాల నిర్వహణ కమిటీ కో కన్వీనర్ పిటి.స్వామి, జడ్పిటిసి ఆముల నారాయణ, ఎంపిపి వ్యాళ్ల అనసూర్య రాంరెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, వివిధ శ్రేణులు తోడేటి శంకర్ గౌడ్, పాతపల్లి ఎల్లయ్య, నారాయణదాసు మారుతి, సిహెచ్.మొగిలి, జెవి రాజు, అడ్డాల రామస్వామి, దీటిబాలరాజు, తానిపర్తి గోపాల్ రావు, చెరుకు బుచ్చిరెడ్డి, వంగ శ్రీనివాస్ గౌడ్, ఎండి.రఫీక్, జాహిద్ పాషా, సాగంటి శంకర్, తిరుపతి నాయక్, పెంట రాజేష్ తదితరులున్నారు.

# బిజెపికి తెలంగాణలో మనుగడ లేదు

**- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** తెలంగాణ భావాలను, ఆకాంక్షలను అవమానపరిచిన బిజెపికి తెలంగాణలో మనుగడ లేదని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్రను, త్యాగాన్ని నేటి తరానికి గుర్తు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పెద్దమ్మ చౌరస్తా నుండి కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి వరకు పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అధికంగా ఖర్చు చేస్తుందని ఆరోపించారు. పంచవర్ష ప్రణాళిక ద్వారా భారతదేశ నిర్మాణానికి కృషిచేసింది నెహ్రూ అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నెహ్రూ మాటే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను నేటి తరానికి చెప్పడానికి జెండాలు పట్టుకుని బయలుదేరామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తామని, గరీబీ హటావో పేరుతో బడుగు బలహీనవర్గాల






ఆశాజ్యోతిగా ఇందిరాగాంధీ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. పీవీ నరసింహరావు జరిపిన ఆర్థిక సంస్కరణల వల్ల భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు, ప్రజాస్వామ్యాన్ని చంపి ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ భావాలను, ఆకాంక్షలను అవమానపరిచిన బీజేపీకి తెలంగాణలో మనుగడ లేదన్నారు. అవినీతి అక్రమాలతో తెరాస పార్టీ నడుస్తుందన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో రాష్ట్రంలోనే గొప్ప ప్రాధాన్యత సంతరించుకునే విధంగా పాదయాత్ర కొనసాగుతుందన్నాఉరు. ఏడు శాసన సభ నియోజకవర్గాల మీదుగా పాదయాత్ర కొనసాగించడం గొప్ప విషయమన్నారు. మహాత్మాగాంధీ శాంతి పేరుతో దేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో పిలుపునిస్తే ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని, త్యాగమూర్తులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిందన్నారు. భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని, రైతులకు, పేదవారికి అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పార్లమెంట్‌ను స్తంభింపజేసి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో విద్యార్థులు ఉద్యోగాలు రాక నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంత పాలన చేస్తున్నాయన్నారు. రైతు సంక్షేమం కోసం రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభ నిర్వహించారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పొన్నం ప్రభాకర్‌కు ఎనలేని అనుబంధం ఉందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# ప్రతి ఒక్కరు వజ్రోత్సవాల్లో పాల్గొని దేశ భక్తిని చాటాలి

**- మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు**



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని దేశ భక్తిని చాటి చెప్పాలని కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎందరో అమరవీరులు చేసిన త్యాగఫలం మన స్వాతంత్ర్యం అని అందరూ తప్పకుండా పంద్రాగస్టు రోజున ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వేణుమాదవ్, కౌన్సిలర్లు మానుపాటి వేణుగోపాల్, గండు రాంబాబు, టిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె. బాబా, కట్ట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాపాల లక్ష్మీనరసింహుని కళ్యాణం

**- ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయకమిటీ**
**- ఘనంగా కొనసాగుతున్న 18వ అధ్యయనోత్సవాలు**



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ పంచాయితీ పరిధిలోని తాపాల లక్ష్మీనృసింహస్వామి ఆలయ 18వ అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 06న ప్రారంభమైన 12వ తేదీ వరకు కొనసాగనున్నాయి. వేడుకల్లో భాగంగా మంగళవారం ఉదయం ప్రభోదకి, ఆగరింపు, తీర్థ ప్రసాద గోష్ఠి, హోమం, బలిహరణం, నిత్య పూర్ణాహుతి నిర్వహించారు. బుధవారం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం ప్రభోదకి, ఆగరింపు, తీర్థప్రసాద గోష్ఠి,హోమం బలిహరణం నిర్వహిస్తారు. మధ్యాహ్నం12:15గం లకు స్వామివారి కళ్యాణం నిర్వహిస్తారు. ఈ మేరకు ప్రత్యేకంగా వేదిక ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవానికి మంచి ముత్యాలను తీసుకువచ్చారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షం కురుస్తున్న నేపథ్యంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం లక్ష్మీపూజ, సామూహిక కుంకుమార్చన, హోమం, నిత్యపూర్ణాహుతి, బలిహరణం జరిపిస్తారు. రాత్రి 8గంటలకు ఆగరింపు, తీర్థ ప్రసాదగోష్ఠి జరిపిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయి స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొనాలని ప్రధాన అర్చకుడు తిరునగరి వెంకటాద్రి స్వామీ కోరారు.

# బాధిత కుటుంబానికి అండగా పోలీస్ బాస్

**- రూ.25 వేల చెక్కు,నిత్యవసరాల అందజేసిన ఎస్పీ రాహుల్ హెగ్డే**



**కోనరావుపేట,ప్రభాతవార్త** ఇటీవల ఇరాక్‌లో కొలనూల్ పడి మృతి చెందిన దేవరాజు కుటుంబానికి పోలీస్ బాస్ అండగా నిలిచాడు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన ఎనగంటి దేవరాజు ఇటీవల ఇరాక్‌లో మృతి చెందగా, అతని భార్య లాస్య, కూతుళ్లు అన్విత,మనస్విలకు రూ. 25 వేలతో పాటు 25 కిలోల బియ్యంతో పాటు నెలకు సరిపడా సరుకులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ దేవరాజు బతుకు దెరువు కోసం వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోవడం భాదకరమన్నారు. వారి కుటుంబాన్ని పోలీసుశాఖ అండగా ఉంటుందన్నారు. వారి కుటుంబానికి అదుకునేందుకు తమ వంతు చేయూతనందించమన్నారు. అదేవిధంగా ఎన్ఆర్ఐ రాధారపు సత్యం రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్న అనిల్,ఎస్ఐ రమాకాంత్, ఎన్ఆర్ఐలు తోట రామ్, నాయకులు నాగార్జున, నాగభూషణం,దుంపేట నాగరాజులు ఉన్నారు.

# జాతీయ జెండా ర్యాలీలో పాల్గొన్న రాజన్న ఆలయ ఉద్యోగులు

**వేములవాడ, ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజన్న ఆలయ ఉద్యోగులు జాతీయ జెండా చేతపట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. దేవస్థానం ప్రాంగణంలో భక్తులతో పాటు సిబ్బంది త్రివర్ణ పతాకం ర్యాలీలో పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత వజ్రోత్సవాల్లో భాగంగా జెండా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టామని ఆలయ ఉద్యోగులు తెలిపారు. ఆలయ ఈవో రమాదేవి, ఏఈవోలు హరికిషన్, జయ కుమారి, శ్రీనివాస్, నవీన్, డిఈ రఘునందన్, పర్యవేక్షకులు శ్రీనివాస్, వరి నర్సయ్యలు పాల్గొన్నారు.



# 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేశాయి. మంగళవారం నుండి ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ప్రభుత్వమే అందజేయాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. శంకరపట్నం మండలంలో 24 గ్రామ పంచాయితీలు ఉన్నాయని, అరకొరగా జాతీయ జెండాలను పంపిణీ చేశారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. 12వేల జాతీయ జెండాలు అవసరం ఉండగా కేవలం 4400 జాతీయ జెండాలను ఎంపిడివో జయశ్రీ సోమవారం అట్టహసంగా మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు అందజేశారు. మంగళవారం గ్రామాల్లోని ప్రజలు జాతీయ జెండాలు ఇంటికి వస్తాయని ఎదురు చూశారు. జాతీయ జెండాలు ఇంటికి రాకపోవడంతో నిరాశకు లోనయ్యారు. ఇట్టి విషయాన్ని ఎంపిడివో జయశ్రీని వివరణ కోరగా పూర్తి స్థాయిలో జాతీయ జెండాలను అందలేదని కేవలం 4400 జాతీయ జెండాలు ఉన్నతాధికారులు తమకు అందజేశారని, అందులో 102 జాతీయ జెండాలు డ్యామేజీ అయ్యాయని, మిగతా జాతీయ జెండాలు మంగళవారం కార్యాలయానికి చేరుకున్నాయి. అన్ని గ్రామాలకు క్షేత్రస్థాయిలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో జాతీయ జెండాలను అందజేసి, 75వ స్వాతంత్ర్య భారతవజ్రోత్స వాల పండుగను ప్రతి ఇంటికి కనబడే విధంగా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి ఉమ్మెంతల సరోజన, తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు, ఎంపిడివో జయశ్రీ, ఆర్ఐ లక్ష్మారెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గజ్జెల్లి హనుమంతు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్ రెడ్డి, కోటిలింగం, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పాలక వర్గ మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

**-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని మున్సిపల్



చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జాతీయ జెండా ఎగురవేయాలనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి, మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి గాంధీ చౌరస్తాలో జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కమీషనర్ సమ్మయ్య, సిఐ రామచంద్ర రావు, ఎస్ఐ యూనిస్ అహ్మద్, కౌన్సిలర్లు సిల్ఆర్‌పి, ఆర్‌పి, ఏఎన్ఎం, ఆశా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి 19వ వార్డులో ప్రతి ఇంటికి జాతీయ జెండాలను అందజేసి ఇంటిపై జాతీయ జెండాలను ఎగరవేయాలని తెలిపారు. సిఎం కేసీఆర్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని, దేశ భక్తిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ రామారావు, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ జేరిపోతుల వాణి, వార్డు ఇంచార్జీ జి. పోశం, ఆర్పి జెరిపోతుల సృజన, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, ఉడత వెంకటేష్, విజయగిరి రాజు, మల్లమ్మ, రాజ్‌కుమార్, సరోజన, రావుల సందీప్, బిక్షపతి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కేశవపట్నం బస్టాండ్‌లో జాతీయ గీతాలపన

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

75వ స్వాతంత్ర్య భారత దినోత్సవంలో భాగంగా మంగళవారం శంకరపట్నం మండలం కేశవపట్నం బస్ స్టాండ్‌లో జాతీయ గీతాలపన



కార్యక్రమాన్ని బస్టాండ్ ఇంచార్జీ గుర్రం స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.... 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకోవాలని టిఎస్ ఆర్టీసి ఎండి ఉత్తర్వుల మేరకు హుజురాబాద్ డిపో మేనేజర్ అర్పిత ఆధ్వర్యంలో బస్టాండ్‌లో జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పావురాల రవి, రాచర్ల సమ్మయ్యతో పాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ జెండాలు పంపిణీ చేసిన ఎంపిపి, ఎస్ఐ, ఎంపిడివో

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో మంగళవారం 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, పోత్కపల్లి ఎస్ఐ శీలం లక్ష్మణ్, ఎంపిడివో జి. సత్తయ్యలు పాల్గొని జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతదేశంకు స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసిన మహానీయుల వలన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సా వాల్లో భాగంగా ప్రతి ఇంటి పైన జాతీయ జెండాలు ఎగురవేయాలని, స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, ఎంపిడివో సత్తయ్య, ఎస్ఐ శీలం లక్ష్మణ్, ఏపిఎం మంగేశ్వరి, ఎంపివో వాజీద్, సామ మనమ్మ, శంకర్, ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, ఐకెపి సిసి విజయ, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల అధ్యక్షులు, అంగాన్‌వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## గోపరపల్లిలో జాతీయ జెండాలను పంపిణీ చేసిన ఎస్ఐ లక్ష్మణ్

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో మంగళవారం 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా గోపరపల్లి గ్రామ సర్పంచ్ కర్క



మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పోత్కపల్లి ఎస్ఐ శీలం లక్ష్మణ్ పాల్గొని జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... 75వ స్వాతంత్ర్య భారత వజ్రోవాల్లో భాగంగా త్రివర్ణ పతాక జాతీయ జెండాలు ప్రతి ఇంటిపైన ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు చురుగ్గా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారన్నారు. ఈ కార్యమ్రంలో ఎస్ఐ శీలం లక్ష్మణ్, సర్పంచ్ కర్క మల్లారెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి, అంగాన్‌వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన శ్రీ చైతన్య ఐపిఎల్ విద్యార్థి

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**



స్థానిక తీగలగుట్టపల్లి విద్యారణ్యపురిలోని శ్రీ చైతన్య కరీంనగర్ ఐపిఎల్ పూర్వ విద్యార్థి గుండ విఘ్నేష్ జేఈఈ మెయిన్స్‌లో 291 ర్యాంకు సాధించి జాతీయ స్థాయిలో శ్రీ చైతన్య కరీంనగర్ ఐపిఎల్ పాఠశాల సత్తా చాటినట్లు శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుండ విఘ్నేష్‌ని అభినందించి ఆయన మాట్లాడుతూ... గుండ విఘ్నేష్‌కి ఐఐటి బీజాలు వేసింది తమ పాఠశాల అని చెప్పుకోవడానికి చాలా గర్వంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ ఆచార్య, డైరెక్టర్ శ్రీ విద్య, డిజిఎం లక్ష్మణ రావు, ఆర్ఐ రాజు, ఏజెడ్‌పిసి ప్రవీణ్ కుమార్, ఐపిఎల్ ఇంచార్జీ బాలకృష్ణ రెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జీ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఏవోలు, కిషన్ రెడ్డి, పులి సుధీర్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు ప్రారంభం

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు కరీంనగర్ మండల వ్యాప్తంగా ప్రారంభం అయ్యాయి. రేకుర్తి 18వ డివిజన్ కార్పొరేటర్ సుధోగని మాధవి - కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రీన్ హోమ్స్ వాల్యు హోమ్స్‌లో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడిచిన శుభ సందర్భంగా వజ్రోత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎందరో మహానుభావుల కృషి త్యాగల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఏదుల్ల రాజశేఖర్, కాలనీవాసులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



# ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ

**- ప్రతి ఇంటిపై జాతీయ జెండాను పెట్టాలి**

**- ఎంపీపీ పడగల మానస రాజు, ఎంపిడివో పి.లాచ్చలు, ఎస్ఐ పి.లక్ష్మారెడ్డి**

తంగళపల్లి, ప్రభాతవార్త :

స్వతంత్ర్య భారత వజ్రోత్స వాలు రెండో రోజులో భాగంగా, మంగళవారం తంగళపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపిడివో పి.లచ్చాలు ఆధ్వర్యంలో ఎంపిపి పడగల మానస రాజు అధ్యక్షతన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు, మండల కేంద్రంలోని ప్రతి ఇంటింకి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాల కార్యక్రమాలు ఈ నెల 8వ తేదీ నుండి ఆగస్టు 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా తంగళపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ వజ్రోత్స వాల్లో భాగంగా 1947 ఆగస్టు 15 నుండి ఇప్పటి 15 ఆగస్టు 2022 వరకు మన దేశం, మనం సాధించిన విజయాలను గుర్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ 75 సంవత్స రాల కాలంలో మన భారతదేశం ప్రపంచంలో ఒక శక్తివంతమైన దేశంగా తయారవడం మనందరికీ గర్వకారణమని గర్వంగా చెప్పారు. భారతదేశంలో మన తెలంగాణ రాష్ట్రం 29వ రాష్ట్రంగా ఆవిర్భవించి అనేక సంక్షేమ పథకాలు తోటి దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని మాట్లాడారు. అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ఫలితాలను మనమ ందరం ఈనాడు అనుభవిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుపుకుంటున్నటువంటి వజ్రోత్స వాలలో భాగంగా మన దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టిన గాంధీజీ, సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్, సావర్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆజాద్ చంద్రశేఖర్ లాంటి ఎందరో మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజలు రాబోయే 13, 14, 15వ తేదీలలో మూడు రోజుల పాటు వారి వారి ఇంటిపై మూడు రంగుల జెండా(త్రివర్ణ పతాకం) ఆవిష్కరించాలన్నారు. కాబట్టి మనమందరం ఈ దేశం, రాష్ట్రం గర్వపడే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వజ్రోత్స వాల్లో పోలీసుశాఖ వారి పాత్ర చాలా కీలకం కానుందన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు 16వ తేదీన పోలీసుశాఖ ఆధ్వర్యంలో జాతీయ గేయాలాపన, 2కే రన్, స్పోర్ ్స తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలందరినీ చైతన్యపరచడం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు మనం ఈ విధమైన స్వేచ్ఛ వాతావరణంలో, ఇంత ఆధునికమైన జీవితాన్ని గడుపుతున్నామంటే ఆనాడు ఆ మహనీయులు పోరాటం చేసి సాధించిన స్వాతంత్ర్య ఫలితం వల్లనే మనం ఈరోజు ఇలా ఉన్నామని వివరించారు. మహనీయుల త్యాగాలకు గుర్తుగా మనం ఈ వజ్రోత్స వాలను జరుపుకుంటున్నామన్నారు. రాబోయే 13, 14, 15 రోజులు మండల ప్రజలు వారి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. మహనీయుల త్యాగాలకు గుర్తుగా జరుపుకునే ఈ వజ్రోత్స వ కార్యక్రమంలో యువకులు, విద్యావంతులు, ప్రజలందరూ రోజులో కొంత సమయం కేటాయించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్స రాలు పూర్తవుతున్న సందర్భంగా 15 రోజుల పాటు జరిగే స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితమే ఈ స్వాతంత్ర్యమని, ప్రభుత్వ ఆదేశానుసారం ఏర్పాటు చేసినటువంటి స్వంతత్ర భారత వజ్రోత్స వాలను ఈ నెల 8వ తేదీ నుండి 22వరకు గ్రామస్థాయి, మండల స్థాయి, జిలా ్ల స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు ఈ వజ్రోత్స వాలను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలన్నారు. ఇందులో భాగంగా దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుల చరిత్రను సినిమా ద్వారా విద్యార్థులకు చూపించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 రోజుల వజ్రోత్స వ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, పంచాయతీ కార్యదర్శి తూము శ్రీధర్‌రెడ్డి, ఎపీఎం పర్శరాములు, టిఆర్ఎస్ తంగళపల్లి టౌన్ అధ్యక్షుడు బండి జగన్, ప్రధాన



కార్యదర్శి నులుగొండ శ్రీనివాస్, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, క్యారం జగత్, ఆసాని లక్ష్మారెడ్డి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ బండి లక్ష్మణ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకారపు రవీందర్, యూత్ నాయకులు నేరెళ్ల అనిల్, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జెండా పండుగను ప్రతీ కుటుంబం దేశభక్తితో జరుపుకోవాలి

**- ఎంపీపీ జనగామ శరత్‌రావు**

**- స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాలి**

**- జడ్పీటిసి గుండం నర్సయ్య**

**- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలి**

**- రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు**

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని తెర్లుమద్ది గ్రామంలో ఆగస్టు పదిహేను స్వాతంత్ర్యం దినోత్స వాన్ని పురస్కరించుకొని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వజ్రోత్స వాల్లో భాగంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు ఆధ్వర్యంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక సర్పంచ్ కలకొండ కిషన్‌రావుతో కలిసి గ్రామంలో పండుగ వాతావరణంలో జాతీయ జెండాను ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితమే ఈ స్వాతంత్ర్యం అని అన్నారు. అంతటి మహానుభావులను ప్రతిఒక్కరినీ స్మరించుకోవాలని ప్రతిఒక్కరిలో దేశభక్తి భావం పెంపొందాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఇంటింటికి జెండా కార్యక్రమాన్ని చేపట్టిందని చిన్న పెద్దలంతా కుటుంబ సమేతంగా జెండా పండుగ జరుపుకొని దేశభక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్స య్య, మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం జనాభాయి, గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, మాజీ మండల సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్‌రావు, రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్, మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మాజీ ఏఎంసి చైర్మన్ ఉల్లి యాది మల్లేష్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సి ంహారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ అన్వర్, తెరాస సీనియర్ నాయకులు మెంగని మనోహర్, టిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు నవాజ్, అశోక్, బాలచంద్రం, నాగుల శ్రీనివాస్, నాగుల నవీన్, కనకయ్య, ప్రవీణ్, బాల పోచయ్య, పర్శరా ములు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మండేపల్లిలో జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాల్లో భాగంగా మంగళవారం ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ గణప శివజ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 75 సంవత్స రాల భారత వజ్రోత్స వ వేడుకల్లో ప్రజలందరూ భాగస్వాములై జాతీయ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధర్మారెడ్డి నాగరాజు, వార్డు సభ్యులు నక్క బబిత, దుబ్బాక లత, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి, మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్‌రెడ్డి, కారోబార్ దుర్మట్ల లచ్చిరెడ్డి, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ఐదు లక్షల పదివేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పిటిసి లక్ష్మణరావు, సర్పంచ్ కొండాపురం బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల ప్రెసిడెంట్ వరుస కృష్ణహరి, తెరసా గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డి నర్స య్య, ఫ్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, మండల కోఆప్షన్ జబ్బర్, ఫ్యాక్స్ డైరెక్టర్ ల్యాగల సతీష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల శేఖర్‌రెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగ శివరాంరెడ్డి, మండల తెరాస ఉపాధ్యక్షులు మురళీధర్, తెరాస గ్రామ ఉపాధ్యక్షుడు ఇల్లందుల బాపురెడ్డి, వార్డు మెంబర్ రాజాం, తెరాస యూత్ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి, మొడుసు శ్రావణ్‌రెడ్డి, తెరాస నాయకులు అంబటి నర్స య్య పాల్గొన్నారు.

# వజ్రోత్సవ సంబురాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

**- సిఐ ఉపేందర్**

ముస్తాబాద్, ప్రభాతవార్త :

75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాల్లో భాగంగా ముస్తాబాద్ మండల ప్రజలందరూ ప్రభుత్వం రూపొందించిన పలు కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో 75వ ఆజాదికా అమృత్ మహోత్స వాల్లో భాగంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు నేతృత్వంలో సిబ్బంది వినూత్న ప్రదర్శన చేశారు. 75వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణలో వన మహోత్స వాన్ని పురస్కరించుకొని 75 మొక్కలతో 75 ఆకృతి వచ్చేలా మొక్కలు నాటారు. వాటిలో జాతీయ జెండా రంగులను నింపి చూపరులను ఆకట్టుకున్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన ఈ ఆకృతిని సిఐ ఉపేందర్ వీక్షించి ఎస్ఐతో పాటు సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలందరూ వజ్రోత్స వ వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. మన దేశ నాయకుల గొప్పతనాన్ని ప్రతిఒక్కరూ స్మరించుకుని దేశభక్తి చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుల్ మల్యాల రవి, నాగవెల్లి బాల శ్రీనివాస్, కుమార్, రాజు, రాజశేఖర్, దామోదర్, చంద్రశేఖర్, వెంకన్న పాల్గొన్నారు.









ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసి గిరిజన నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసులు

# అంగరంగ వైభవంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు

కెరమెరి, ప్రభాతవార్త

మంగళవారం మండల కేంద్రంలో ఆదివాసి గిరిజనులు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆదివాసి భవనం వద్ద డోలు వాయిదాల్య నడుమ గిరిజన సాంప్రదాయ పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారి గుండా ర్యాలీనిర్వహించి ఆదివాసుల ఆరాధ్యదైవం అసువులు బాసిన పోరుగడ్డ జోడేఘాట్‌లో కుమ్రం భీంకు పూలమాలలు వేసి నివాళులర్పించి సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యాక్షుడు కోవ విజయ్, మహిళా నాయకురాలు కోవ ఇందిరా, బొజ్జిరావు, మడావి రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

పెంబి, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్బంగా పెంబి మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం డోలు చప్పుళ్లతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. పార్టీలకు అతీతంగా వచ్చిన నాయకులు, ఆదివాసిలు, గిరిజనులు ఆదివాసి పోరాట యోధులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మండల అధ్యక్షుడు గోరి పెద్దయ్య, కోలాం గిరిజన సంఘం అధ్యక్షుడు భీంరావు, బీజేపి నాయకులు హరినాయక్, కట్ల అశోక్, పడాల రాజశేఖర్, మండల అధ్యక్షుడు తులాల సదాశివ్, కాంగ్రెస్ అధ్యక్షుడు స్వప్నిల్‌రెడ్డి, నాయకులు మంచికట్ల లక్ష్మణ్, వెడ్మ శేఖర్, సర్పంచ్‌లు వసంత్, దేవ్‌రావు, సూర్యభాను, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఆదివాసులు

# ఘనంగా మొహర్రం వేడుకలు

కెరమెరి, ప్రభాతవార్త



మొహర్రం వేడుకలను మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం కాలనీవాసులు ఘనంగా జరుపుకున్నారు. గత వారం రోజులుగా మొహర్రం ఉత్సవాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో చివరి రోజు కావడంతో ప్రతీ వీధిలో ఊరేగింపు చేపట్టారు. పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు పీరీల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పండుగను కుల మతాలకతీతంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో వైస్ ఎంపిపి అబ్దుల్ కలాం ఆద్వర్యంలో రసం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీవాసులు సంతోష్, రాజయ్య, కృష్ణ, శంకర్, ఇరుగు సంతోష్, సాగర్, శంకర్, గోగర్ల వెంకటి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## 16వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

నేరడిగొండ, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మంగళవారం నాటికి 16వ రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు పట్టించుకునే నాథుడే లేక ఎంతో బాధాకరంగా ఉందని, అంతేకాకుండా ఎలాంటి ప్రకటన కూడా ఇవ్వకపోగా ఎంతో బాధను కలిగిస్తుందని వీఆర్‌ఓలకు పేర్కొన్నారు. నిరవధిక సమ్మె చేస్తున్న సీఎం కేసీఆర్ వారి యొక్క బాధను పట్టించుకోవడం లేదని, వారిపైన దయ చూపడం లేదని వీఆర్‌ఏలు ఎంతో బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు పెద్దులు, ఉపాధ్యక్షులు రఫీ, కార్యదర్శి సెంటన్న, రాజారాం, షకీల్, పోశెట్టి, అడెల్లు, సంధ్య పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో పలువురి చేరిక

కాగజ్‌నగర్, ప్రభాతవార్త



కాగజ్‌నగర్‌లోని తాలూకా పార్టీ కార్యాలయంలో మంగళవారం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జి పెద్దపల్లి కిషన్‌రావు సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. బెజ్జూర్ మండలంలోని అంబగట్ట, కుకుడ, బెజ్జూర్ గ్రామాలకు చెందిన షారుక్, సాయికుమార్, సందీప్, బాలాజీ, అర్షద్, సాజీద్, పవన్, నిసార్, సత్తార్, భాస్కర్, సంతోష్, సంజీవ్, అజహార్‌లతో పాటు 20 మంది పార్టీ సభ్యత్వం తీసుకుని పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం బెజ్జూర్ మండల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఇంచార్జిగా అస్లం ఖాన్ నియమించినట్లు పెద్దపల్లి కిషన్‌రావు తెలిపారు. అనంతరం ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక డాడానగర్ చౌరస్తాలో గల ఆదివాసి ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

నిర్మల్ వార్త



## 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

జైనథ్, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు మారిశెట్టి గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సావాపూర్ విజయ్‌కుమార్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లింగారెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గజానన్, మండల పంచాయతీ అధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## భారత వజ్రోత్సవ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్..

ఉట్నూర్, ప్రభాతవార్త

ఉట్నూర్ మండలంలోని జడ్పీచైర్మన్ నివాసంలో 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికీ జాతీయ జెండా

నేరడిగొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఇంటింటికీ జాతీయ జెండాను పెట్టాలన్న ఉద్దేశంతో మూడు రంగుల జాతీయ జెండాను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, వివిధ సర్పంచులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

★ గిరిజన హక్కులపై అవగాహన కల్గి ఉండాలి ★ విద్యతోనే గిరిజన అభివృద్ధి సాధ్యం
★ సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దారవత్ పంతులానాయక్

**నస్పూర్, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయ పక్కన గల మినీ ఫంక్షన్‌హాల్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సింగరేణి గిరిజనుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ పంతులానాయక్ పాల్గొన్నారు. ముందుగా మహానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారావత్ పంతులానాయక్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు. గిరిజనులు విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతీ ఒక్కరు హక్కులపై అవగాహన కల్గి ఉండాలని, గిరిజనులకు చెందవల్సిన రిజర్వేషన్ కాని, ఉద్యోగాలు కానీ


జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

సాధించుటకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని ఈ కృషి ఫలితంగానే సింగరేణిలో 6శాతం ఉద్యోగాల భర్తీకై రాజ్యాంగ స్పూర్తిగా పోరాడి గిరిజనులకు చెందవల్సిన 665 ఎస్టీ బ్యాక్‌లాక్ ఉద్యోగాలను విజయవంతంగా పూర్తిచేసుకున్నామని, అందులో భాగంగా మొదటి విడతలో 309 మంది గిరిజన అభ్యర్థులు ఇదివరకే నియామకం అయినట్లు తెలిపారు. సమిష్టి కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు. అనంతరం సమావేశానికి విచ్చేసిన గిరిజన నాయకులు, ఉద్యోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ లైజన్ ఆఫీసర్ వీరన్న, ఎస్టీ పీపీ లైజన్ ఆఫీసర్ భీమానాయక్, శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు మోహన్, ప్రధాన కార్యదర్శి రాజునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధారవత్ రాజేష్, బెల్లంపల్లి రీజియన్ వైస్ ప్రెసిడెంట్ గోపాల్‌నాయక్, గిరిజన ఉద్యోగులు అమర్‌సింగ్, సక్రు, మందమర్రి ఏరియా ప్రెసిడెంట్ జాదవ్ బాబు, నాయకులు సురేష్, రవి, వసంత్, శ్రీనివాస్, కొత్తగా నియామమైన బదిలీ వర్కర్లు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వర్కింగ్ ప్రెసిడెంట్, సింగరేణి గిరిజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌ను సన్మానిస్తున్న దృశ్యం, మహానీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

# భక్తిశ్రద్ధలతో పీరీల పండుగ


బారేగూడలో బంగ్లాలో పీరీలు


పీరీల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట పట్టణంలో మొహర్రం వేడుకలు కుల, మతాలకతీతంగా మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వాడ వాడలా పీరీలను డప్పు చప్పుల మధ్య ఊరేగించారు. పీరీలను అలయ్ బలయ్ తీసుకుని పలువురు భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్థానిక చెరువులో పీరీలను నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలం బారెగూడ గ్రామం భీ ఫాతిమ నాల హైదర్ దేవస్థానంలో ఘనంగా పీరిల పండుగను జరుపుకున్నారు. వివిధ గ్రామాల నుండి అతి పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కిన మొక్కులు, పుట్టు వెంట్రుకలు సమర్పించుకున్నారు. గ్రామంలో ప్రతీ ఒక్కరూ చిన్న పెద్ద తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా ఆట పాటలతో డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ సంబరంగా పీరీలను ఊరంతా ఊరేగిస్తూ మళ్లీ వచ్చే సంవత్సరం వరకు పాడి పంటలు మంచిగా పండాలని, ప్రతీ ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని పీరీలను వేడుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవర వినోద్, మల్లేష్, నందయ్య, సజన్, పెంటు ఖాన్, మెంగాజి, రమేష్, చిన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.



**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

మండలంలోని మునిపెల్లిలో మరియు పీచర, పార్‌పెల్లి, గ్రామాల్లో మొహర్రం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నాం అగ్ని గుండం చుట్టు అస్సైదులా ఆడిన తర్వాత సవారీలు (ప్రధాన పంజలు) లేపారు. అనంతరం డప్పు వాయిద్యాలు అస్సైదులా నృత్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతాన సాఫల్యం కోసం పలువురు మహిళలు నాడలు (దేవునిపై నమ్మకంతో) వేశారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖానాపూర్‌రూరల్, ప్రభాతవార్త**

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో పిల్లలకు పలకలు పంపిణి చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కిషోర్ నాయక్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, సమాజానికి భవిష్యత్తు ప్రతినిధులైన బాలల బాగోగుల కోసం అందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రతీ రాజకీయ పార్టీకి యువజన విభాగం ప్రధానమని స్వాతంత్ర్య తెలంగాణ ఉద్యమంలో యువకులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. యువకులకు విద్యా, ఉపాధి ప్రధానమైనప్పటికి బీజేపి, తెరాస ప్రభుత్వాలు ఆదిశలో ప్రయత్నాలు చేయడం లేదని విరమ్మించారు. విద్యా, వైద్య సదుపాయాలు, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు , నిరుద్యోగులకు, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సుర్జాపూర్ ఎంపిటిసి సభ్యులు జంగిలి శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ పాష, సుర్జాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీను, లక్ష్మణ్, కోము రవి, నియోజకవర్గ నాయకులు సాయి నరేష్, మండల అధ్యక్షుడు మడిగెల అనిల్, సుర్జాపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోర్తటి వంశీ, సుర్జాపూర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.



పలకలను పంపిణీ చేస్తున్న నాయకులు

## జాతీయ జెండాల పంపిణీ

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాలను అన్ని గ్రామ పంచాయతీలకు మంగళవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడ్వాల పద్మ రమేష్, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



జాతీయ జెండాలు పంపిణీ చేస్తున్న అధికారులు

# ఆదివాసుల హక్కుల సాధనకై ఏకం కావాలి

* ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో ఆదివాసి సంఘాల నాయకులు

**జైనూర్,ప్రభాతవార్త**

ఆదివాసుల హక్కుల సాధనకు ఆదివాసులు ఏకంగా ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని జైనూర్ మార్కెట్ నుండి దుబ్బగూడ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడున్న రాణి దుర్గవతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభలో పోరాట యోధుడు కుమ్రం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసిల హక్కుల సాధనకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ఆదివాసులకు వచ్చే ఫలాలు లంబాడిలు పొందుతున్నారని, లంబాడిలను ఎస్టిజాబిత నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, రాంజిగోండు భవనానికి జైనూర్‌లో స్థలం కేటాయించాలన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న ఆదివాసులకు డబుల్‌బెడ్‌రూంలు కల్పించాలని అన్నారు. ఐటిడిఏ ద్వారా ప్రత్యేక డీఎస్సి నిర్వహించి అర్హులైన ఆదివాసి అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఈ యేటా అతివృష్టి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆదివాసుల సమస్యల పరిష్కారానికి జేఏసి కమిటి ఏర్పాటు చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసి చిన్నారులు నిర్వమించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనకయ యాదవ్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, కుమ్రంభీం మనవడు కుమ్ర సోనెరావు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు మెస్రం మొతిరాం, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, మడావి భీంరావు, శ్యాంరావు, ఎంపిటిసిలు భగవంత్‌రావు, జుగాదిరావు, మార్కెట్ కమిటి డైరెక్టర్ కనక గంగారాం, పూసం మారు, గెండా లక్ష్మణ్, ఆదివాసి సంఘాల నాయకులు కనక వెంకటేశ్వర్‌రావు, మొహన్, ఉర్వేత ప్రకాష్, మహిళ సంఘాల నాయకులు మొతుబాయి, జంగుబాయి, అన్ని ఆదివాసి సంఘాల నాయకులు ఉన్నారు.


జైనూర్‌లో అభివాదం చేస్తున్న ఆదివాసి సంఘాల నాయకులు


నృత్యాలు చేస్తున్న చిన్నారులు

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివాసి భవనంలో మంగళవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కు అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా రాయి సెంటర్ నుండి ర్యాలీగా బయల్దేరి వచ్చి ఆదివాసి భవన్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న ఆదివాసి భవనం 9 తెగలకు సంబంధించిందని అందరూ వినియోగించుకోవచ్చని అన్నారు. ఆదివాసిలు విద్యా , వైద్యం, ఆరోగ్యం, ఉపాధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్య వృత్తి అయిన వ్యవసాయాన్ని అభివృద్ధి పర్చడానికి గిరి వికాస పథకంలో భాగంగా 580 గ్రామాలకు త్రీపేస్ విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి నిర్ణయించామని, దీనిలో భాగంగా ఇప్పటికే 450 ఆవాసాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చినట్లు తెలిపారు. ఆదివాసీలు ఐక్యమత్యంతో ఉండి వారి హక్కులను, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసి విద్యార్థులు విద్యలో అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పోడు భూముల సమస్య కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ ఆదివాసిల అభివృద్ధి జరగాలంటే వలసవాదులకు పథకాలు రాకుండా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. బ్యాంకుల్లో అందించే రుణాలు ఆదివాసీలకు ప్రాధాన్యత ఇచ్చేలా చూస్తామని తెలిపారు. జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఆదివాసిలు వారి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వాడలోని బ్రాహ్మణ కమ్యూనిటిహాలులో నిర్వహించిన వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. అనంతరం వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన గాంధీ జీవిత చరిత్ర సినిమాను విద్యార్థులతో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి జడ్పిటిసి చంద్రశేఖర్, ఎంపిపిలు మల్లికార్జున్, మోతిరాం, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్, మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, ఆర్డివో దత్తు, జిల్లా స్థాయి నాయకులు, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాడుదాం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుదామని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహెమాన్ పిలుపునిచ్చారు. జర్నలిస్టులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తు హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆర్‌సి ఇంచార్జిలకు, డివిజన్ స్థాయి రిపోర్టర్లకు ఆర్టిసి బస్సు ప్రయాణంలో స్టేట్ బస్సు పాస్ సౌకర్యం కల్పించారని కానీ ప్రస్తుతం ఆ సౌకర్యాన్ని తొలగిస్తు ఐఅండ్‌పిఆర్ శాఖ అధికారులు సర్క్యూలర్ జారీ చేయడం సిగ్గుచేటన్నారు. దీనిని ఖండిస్తు ఈనెల 10న ఉదయం 11.30 గంటలకు కలెక్టర్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



## నిషేధిత గుట్కా పట్టివేత

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

ఆసిఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ అధికారులు నిషేధిత గుట్కాను పట్టుకున్నారు. మంగళవారం ఎస్పి సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు ముందస్తు సమాచారం మేరకు ఆసిఫాబాద్ మండలంలో తనిఖీలు నిర్వహిస్తుండగా నిషేధిత గుట్కా పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ సుధాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో తనిఖీలు నిర్వహిస్తుండగా నిచల్ అనే వ్యక్తి వద్ద గుర్తించినట్లు పేర్కొన్నారు. వీటి విలువ రూ. 19950 ఉంటుందని తెలిపారు. పట్టుకున్న నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ సందీప్‌కుమార్, కానిస్టేబుల్ రమేష్, మధు, సంజయ్, విజయ్, తిరుపతి ఉన్నారు.

## అంతర్రాష్ట్ర రాకపోకలు నిలిపివేసిన అధికారులు

**సిర్పూర్(టి),ప్రభాతవార్త**

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అంతరాష్ట్ర వంతెనలు, లోలేవల్ వంతెనల పై నుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో సిర్పూర్ (టి) మండలానికి రవాణా వ్యవస్థ స్తంభించి పోయింది. సిర్పూర్(టి), పోడ్స అంతర్రాష్ట్ర వంతెన వెంకట్రావ్‌పేట్ వద్ద బ్రిడ్జి పై నుండి పెన్‌గంగా ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మహారాష్ట్ర వైపు వెళ్లే ప్రజలకు అధికారులు రాపోకలు నిలిపివేశారు. హుడ్కిలి లోలేవల్ వంతెన పై నుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో మండలంలోని జక్కాపూర్, మాకిడి, మహారాష్ట్రకు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామంలోని ప్రజలు ఇబ్బందులుకు గురైనట్లయితే తహసీల్దార్ రవీందర్, ఎస్ఐ రవికుమార్‌లకు సమాచారం అందించాలని తెలిపారు.



## పురుగుల మందుతాగి రైతు ఆత్మహత్య

**పెంబి,ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో కడెం వారు ప్రవాహానికి 5 ఎకరాల పంట కొట్టుకుపోయిందని, తెచ్చిన అప్పు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన పెంబి మండలంలోని సెట్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పెంబి మండలంలోని సెల్‌పట్లి గ్రామానికి చెందిన తోట గంగరాజు (47) అను రైతు తన ఎకరం భూమికి తోడు నాలుగు ఎకరాల భూమి కౌలుకు తీసుకుని మొత్తం 5 ఎకరాలలో పత్తి పంట వేయగా కడెం వాగు వరద వల్ల మొత్తం పత్తి పంట కొట్టుకుని పోయిందని పంట పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని బాధ పడుతూ తాగుడుకు బానిసై జీవితం మీద విరక్తితో సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. చికిత్స నిమిత్తం నిర్మల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందిన తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి వార్త తెలుసుకున్న పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రాంచందర్ ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యుడికి రూ. 5వేలు ఆర్థిక సహాయం చేసి సానుభూతి తెలిపారు.


మృతిచెందిన గంగరాజు



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆజాది గౌరవ్ యాత్ర

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం మార్కెట్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆజాదికి గౌరవ్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలాలలు వేసి నివాళులర్పించి గౌరవ్ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్, కోరళ్ల కృష్ణారెడ్డి, ఆసిఫాబాద్ నియోజకవర్గం నాయకులు మరుసకోల సరస్వతి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, జిల్లా ఓబీసి అధ్యక్షుడు దాసరి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, ఎంపిటిసిలు మహేష్, తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్ రాంటెంకి కిరణ్, మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, షబ్బీర్ హుస్సేన్, సింగిల్ విండో చైర్మన్ అజ్మీర మహేష్‌నాయక్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఎలమంచలి జగన్, మాజీ జడ్పిటిసిలు, మాజి ఎంపిటిసిలు, మాజి కౌన్సిలర్లు, మాజి సర్పంచ్‌లు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దేశం గర్వించేలా వజ్రోత్సవ వేడుకలు

– భగత్‌నగర్‌లో ఇంటింటికీ జెండాల పంపిణీలో మంత్రి

**కరీంనగర్ కార్పోరేషన్, ప్రభాతవార్త:** ప్రపంచ దేశాలు ఈర్షపడేలా.. భారత దేశం గర్వించేలా తెలంగాణరాష్ట్రంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు జరుపాలని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు కరీంనగర్‌లో అమృత్ మహోత్సవ్ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. 15 రోజుల వజ్రోత్సవాల షెడ్యూల్‌లో భాగంగా మంగళవారం కరీంనగర్‌లోని మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 33వ డివిజన్ భగత్‌నగర్‌లో మంత్రి గంగుల కమలాకర్ ఇంటింటికీ తిరిగి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశ గౌరవాన్ని పెంచాలని కోరారు. అన్ని మతాలు, కులాలు సంతోషంగా కలిసి మెలిసి జరుపుకునే పండగ అని, అందరూ భాగస్వాములై వజ్రోత్సవాల వేడుకలను విజయవంతం చేసి దేశ ఖ్యాతిని పెంచాలని పిలుపునిచ్చారు. మేయర్ సునీల్‌రావు, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, అదనపు కలెక్టర్‌లు గరిమ అగర్వాల్,



శ్యాం ప్రసాద్‌లాల్, సిపి సత్యనారాయణ, డిప్యూటీ చల్ల స్వరూపరాణి, కమిషన్ సేవా ఇస్లావత్, పాలకవర్గ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు, పోలీసులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ వరం

- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం అని బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని 232 మంది లబ్ధిదారులకు 95.82 లక్షల విలువైన చెక్కులను మీ సేవా కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ వరంగా నిలుస్తుందన్నారు. తెలంగాణలోని నిరుపేదలను ఆదుకునేందుకు సిఎం కెసిఆర్ అందరివాడుగా.. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాల లబ్దిదారులు సిఎం కెసిఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ పట్టణానికి సంబందించి 134 మంది లబ్దిదారులకు 56.60 లక్షల విలువ చేసే చెక్కులు.. కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన 35 మందికి 13.38 లక్షలు, కొత్తపల్లి మండలానికి చెందిన 32 మందికి



11.75 లక్షలు, జిల్లాలోని ఇతర నియోజకవర్గాలకు చెందిన 31 మందికి 14.8 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ వై.సునీల్‌రావు, చల్ల హరిశంకర్, గంట కల్యాణి, శ్యామ్ సుందర్‌రెడ్డి, సుంకిశాల సంపత్‌రావు తదితరులున్నారు.

# ఆదివరాహుని చల్లని చూపులు ప్రజలపై ఉండాలి

- ఆదివరాహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి కొప్పుల



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** ఆదివరాహుని చల్లని చూపులు ప్రజలపై ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వేడుకున్నారు. ఆదివరాహ సా ్వమి జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారిని మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులు, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజతో కలిసి దర్శించుకున్నారు. మంత్రితోపాటు, ఎంపీ, జడ్పి చైర్మన్‌కు ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాదాచార్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ వెంకటేష్ నేత, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌లు స్వామివారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఈ పురాతన ఆదివరహ స్వామి వరాలిచే దేవుడని అన్నారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో స్వామివారిక మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని అన్నారు. ఆదివరాహ స్వామి కృపతో ప్రజలు సుబిక్షంగా ఉండాదలని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇనగంటి ప్రేమలత జగన్నాథ రావు, ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి, స్థానిక సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, నాయకులు ఇనగంటి రామారావు, దేవి లక్ష్మి నర్సయ్య, పీట్ల గోపాల్, డైరెక్టర్లు దండె కనకరత్నం, భూపల్లి జ్యోతి, పిడుగు ఆ ంజనేయులు, కొలిపాక లక్ష్మి, బొజ్జ చారి, ఆలయ ఈవో కాంతా రెడ్డి తదితరులున్నారు.

# జాతీయ భావం పెంపొందేలా వజ్రోత్సవాల నిర్వహణ

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రజలలో జాతీయ భావం పెంపొందించేలా స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్లుప ఈశ్వర్ అన్నారు. మంగళవారం అమర్ చంద్ కల్యాణ మండపంలో నిర్వహించిన ఇంటింటా జాతీయ జెండా పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల నిర్వహణలో స్వచ్ఛందంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మన హృదయాన్ని కదిలించే అనేక స్వాతంత్ర పోరాట సంఘటనలను భావితరాలకు అందించేందుకు వేడుకలను వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత మాట్లాడుతూ ఎంతో మంది మహానీయుల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర వేడుకలను దేశంలో అత్యధిక ఘనంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించుకుంటున్నామని అన్నారు. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు



చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు, పెద్దపల్లి వార్డు సభ్యులు, జర్నలిస్టులకు మంత్రి జాతీయ జెండాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ , పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ తిరుపతి, జిల్లా అధికారులు, కళాకారులున్నారు.

# ఆగస్టు 12లోపు ఫ్రీడం కప్‌లో పాల్గొనేందుకు రిజిస్టర్ చేసుకోవాలి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆగస్టు 12 లోపు ఫ్రీడం కప్‌లో పాల్గొనేందుకు ఆసక్తి గల గ్రామ టీంలు ఆయా స్థానిక మండల ఎంపిడివోల వద్ద రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలోల భాగంగా నిర్వహించే ఫ్రీడం కప్ నిర్వహణ కోసం ప్రతి మండలంలో ఎంపిడివో, తహశీల్దార్, మండల పంచాయతీ అధికారి, మండల విద్యాశాఖాధికారి, పిటిలతో మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆగస్టు 15, 16 తేదీల్లో మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని, 17, 18న జిల్లా స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. పాల్గొనేందుకు ఆసక్తి గల 15 సంవత్సరాల పై గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తెలిపారు.

## కాల్వల మరమ్మతుకు I కోటి 85 లక్షల నిధులు మంజూరు

- తీరనున్న అంబారీపేట రైతుల ఆయకట్టు కష్టాలు
- మంత్రి కొప్పులకు గ్రామస్తుల కృతజ్ఞతలు

**వెల్గటూర్, ప్రభాతవార్త :** ఎస్ఆర్ ఎస్పి డి 83 బి నుండి డి 83 ఏ లింక్ కెనాల్‌కు కోటి 85 లక్షల 60 వేలు మంజూరు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాలువలు మరమ్మతులు చేయాలని ఈ ప్రాంత రైతులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గత రెండు సంవత్సరాల క్రితం కోరగా స్పందించిన మంత్రి ఎస్సారెస్పీ అధికారులతో స్వయానా పరిశీలన చేయించి రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేయించి నిధుల మంజూరు కోసం ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఈ నేపథ్యంలో పెగడపల్లి మండలం రంగాధమునిపల్లి నుండి అంబారీపేట గ్రామంలోని డి 83 బి నుండి డి83 ఏ లింక్ కొరకు ఒక కోటి 80 లక్షల 60 వేల నిధులు మంజూరు వచ్చింది. దీంతో అంబారీపేట గ్రామస్తుల చిరకాల కల నెరవేరిన సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు గాంధీ సినిమా ప్రదర్శన

- సంగీత థియేటర్‌ను సందర్శించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న ఇద్యార్థులకు గాంధీ సినిమా ప్రదర్శన మంగళవారం ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని సంగీత థియేటర్‌లో జరుగుతున్న గాంధీ చిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి జాతీయ గీతం ఆలపించారు. జిల్లాలో ఉన్న విద్యార్థులకు థియేటర్లలో గాంధీ సినిమా చూపించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. కార్యక్రమంలో డిఈవో మాధవి, తహశీల్దార్ సుధాకర్ తదితరులున్నారు.

## ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురేద్దాం

- మంత్రి కొప్పుల, ఎంపీ బోర్లకుంట, ఎమ్మెల్యే దాసరి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 75వ స్వతంత్ర వజ్రోత్సవాల్లో భ ఆగంగా సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురేద్దామని మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో 75వ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఇంటింటా జాతీయ జెండా ఎగురవేయాలని ఉద్దేశ్యంతో త్రివర్ణ పతాకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ వెంకటేష్ నేత, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేడుకలను అత్యంత ఘనంగా చేపట్టి స్వతంత్ర భారత కీర్తిని దశదిశలా చాటుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజీమ్మన్ సుల్తానా మోబిన్, గౌరవ కౌన్సెలర్, కో ఆప్షన్‌లు, మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, ఆర్‌పిఎలు, మహిళలు, తెరాసా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.